ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

సంపుటి - 02 సంచిక -174 పేజీలు - 08 వెల - 04/- గురువారం 17 ఏప్రిల్ 2025

# అండగా ఉండండి.!



ఆర్థిక పరిస్థితి దృష్ట్యా

ప్రత్యేక దృష్టి సారించండి

గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల అప్పుల కుప్ప

అభివృద్ధి చేసుకుంటూనే ముందుకు సాగుతున్నాం

అమరావతి, పోలవరం, బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్




## 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులతో చంద్రబాబు

అమరావతి, **ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:** రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవాలని 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, సభ్యులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఈరోజు చేసే ప్రతి సాయం అది భారత్‌ను నిలబెడుతుందని అన్నారు. రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం అందించాలని... స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వాలన్నారు. బుధవారం సచివాలయంలో ఆర్థిక సంఘం సభ్యులతో సీఎం సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం అధికారులకు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు స్వయంగా స్వాగతం పలికారు. ఇక, సచివాలయంలోని మొదటి బ్లాక్ లో ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు లాంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు- చేశారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శించి ఆర్థిక సంఘం బృందానికి వివరించారు మిగతాది 2లో...

## స్టే నిరాకరణ.!



- వక్ఫ్ రాజ్యాంగ బద్ధతపై సుప్రీం విచారణ
- స్టే ఇవ్వడానికి సుప్రీం ధర్మాసనం నిరాకరణ
- విచారణ నేటికి వాయిదా వేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ, **ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:** వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. వక్ఫ్ చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం నిరాకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురుసభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్టరూపాన్ని ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకికమైన స్వభాన్ని కలిగిఉందని చెప్పింది. అలాగే కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. ఈ మేరకు నోటీసులు జారీచేసింది. వందల ఏళ్లనాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడినుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటుచేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. మిగతాది 2లో...

## నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వండి

### కంచగచ్చబౌలి భూములపై సుప్రీం సీరియస్

సుప్రీం మార్గదర్శకాలు విస్మరించి

చెట్ల నరికివేతపై ఆగ్రహం

ఆ భూముల్లోనే తాత్కాలిక జైలు నిర్మించి అధికారులను వేస్తాం

నాలుగు వారాల్లో పునరుద్ధరణ నివేదిక సమర్పించాలని ఆదేశం

స్టేటస్‌కో కొనసాగుతుందని వెల్లడి...

విచారణ మే 15కు వాయిదా



న్యూఢిల్లీ, **ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:** కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలని అన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కో కొనసాగుతుందని అన్నారు. మిగతాది 2లో...

## సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్



కేంద్ర న్యాయ శాఖకు సిఫార్సు చేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

మే 13వ తేదీన ముగియనున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీకాలం

మే 14న నూతన సీజేఐగా ప్రమాణం చేయనున్న జస్టిస్ బీఆర్ గవాయ్

**ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీ.ఆర్. గవాయ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ఆయన పేరును ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా కేంద్ర న్యాయ శాఖకు సిఫార్సు చేశారు.సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీకాలం మే 13వ తేదీతో ముగియనుంది. ఆ తర్వాత రోజు మే 14న నూతన సీజేఐగా జస్టిస్ బి.ఆర్. గవాయ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జస్టిస్ గవాయ్ నవంబర్ నెలలో పదవీ విరమణ చేయనున్నారు. ఆయన ఆరు నెలల పాటు ఆ పదవిలో కొనసాగనున్నారు.

## మద్యం కుంభకోణం కేసులో రాజ్ కసిరెడ్డికి సిట్ నాలుగోసారి నోటీసులు

ఈ నెల 19వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్న సిట్

మద్యం కుంభకోణానికి సంబంధించి కసిరెడ్డి, బంధువుల ఇళ్లు, కార్యాలయాల్లో సిట్ సోదాలు

కసిరెడ్డి పెట్టుబడులపై ఆరా తీసిన సిట్



## జపాన్‌లో పెట్టుబడుల వేట

జపాన్ చేరుకున్న సీఎం రేవంత్ బృందం

వారం రోజుల పాటు జపాన్‌లో

ఆతిథ్య విందు ఇచ్చిన భారత రాయబారి

సోని గ్రూప్ సహా వివిధ సంస్థలతో భేటీ



హైదరాబాద్, **ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:** వారం రోజుల పర్యటన నిమిత్తం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం జపాన్ చేరుకుంది. అక్కడి భారత రాయబారి శిబు జార్జ్.. సీఎం, అధికారులకు ఆతిథ్య విందు ఇచ్చారు. టోక్యోలోని వందేళ్ల నాటి ఇండియా హౌజ్‌లో ఇచ్చిన విందులో సీఎం రేవంత్ బృందంతో పాటు- పలువురు తమిళనాడుకు చెందిన ఎంపీలు పాల్గొన్నారు. వివిధ అంశాలపై రాయబారి, తమిళ ఎంపీలతో సీఎం రేవంత్ చర్చించారు. సీఎం రేవంత్‌రెడ్డి.. గురువారం టోక్యోలోని సోనీ గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ.. జెట్రో, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్, వివిధ సంస్థలతో సమావేశం కానున్నారు. సాయంత్రం తోషిబా ఫ్యాక్టరీని రాష్ట్ర బృందం సందర్శించనుంది. ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి గురువారం జపాన్ చేరుకోనున్నారు. మిగతాది 2లో...

## మరోమారు నామినేటెడ్ పోస్టుల భర్తీ

30 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన



అమరావతి, **ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. వరుసగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ వస్తున్నారు.. నామినేటెడ్ పోస్టుల్లో సింహ భాగం తెలుగుదేశం పార్టీ నేతలకు.. ఆ తర్వాత జనసేన నేతలకు.. కొన్ని భారతీయ జనతా పార్టీ నేతలకు కేటాయిస్తున్న విషయం విదితమే కాగా.. తాజాగా, 30 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించింది. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యత ఇచ్చినట్టుగా నేతలు చెబుతున్నారు.. ప్రకటించిన 30 ఏఎంసీ ఛైర్మన్ల పదవుల్లో 25 టీడీపీ, 4 జనసేన, 1 బీజేపీ నాయకులకు దక్కాయి. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటిస్తారని టీడీపీ నేతలు చెబుతున్నారు..

## ఏపీ రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల

వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఖాళీ

మే 9న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు

ఏప్రిల్ 29 నామినేషన్లకు చివరి తేదీ,

మే 2 ఉపసంహరణకు గడువు




2లో

## ఏపీ నుంచి హజ్ కు 1630 మంది యాత్రికులు

ఈనెల 29 నుండి ప్రయాణాలు ప్రారంభం

ప్రభుత్వం తరపున ప్రత్యేక వసతి ఏర్పాట్లు

రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి



2లో

# ఏపీ నుంచి హజ్ కు 1630 మంది యాత్రికులు

## ఈనెల 29 నుండి ప్రయాణాలు ప్రారంభం

## ప్రభుత్వం తరపున ప్రత్యేక వసతి ఏర్పాట్లు

## రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి



**అమరావతి ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:** హజ్ -2025 యాత్ర కు ఆంధ్రప్రదేశ్ నుండి యాత్రికుల ప్రయాణాలు ఈనెల 29వ తేదీ నుంచి ప్రారంభం అవుతున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో హజ్ యాత్ర ప్రయాణాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుండి మొత్తం 1630 మంది ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇందులో 1170 మంది యాత్రికులు హైదరాబాద్ ఎంబార్కేషన్ నుండి బయలుదేరుతున్నారని తెలిపారు. వివిధ దశల్లో హజ్ యాత్ర ప్రయాణ ప్రణాళిక ఖరారు అయిందని తెలిపారు. ఇందులో భాగంగామొదటి విడతలోమొత్తం 236 మంది ఈనెల 29వ తేదీ నుండి మే 11 తేదీ వరకు హైదరాబాద్ నుండి మదీనా మునవ్వరా కు బయలుదేరుతారని పేర్కొన్నారు.రెండవ విడతలో 934 మంది మే 19 వ తేదీ నుండి 27 తేదీ వరకు హైదరాబాద్ నుండి జెద్దా కు యాత్రికులు బయలుదేరనున్నట్లు వెల్లడించారు.అలాగే బెంగళూరు ఎంబార్కేషన్ నుండి 452 మంది హజ్ యాత్రికులు ఈ నెల 30 తేదీ నుండి మే 15 వ తేదీ వరకు బెంగళూరు నుండి మదీనా మునవ్వరాకు బయలుదేరుతారని తెలిపారు.హైదరాబాద్ ఎంబార్కేషన్, బెంగళూరు ఎంబార్కేషన్ ల నుండి హజ్ యాత్ర కు బయలుదేరుతున్న ఆంధ్రప్రదేశ్ హజ్ యత్రికులకు వసతీ సౌకర్యాలు కల్పించే విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు.తమ ఆరోగ్యరీత్యా హజ్ నిబంధనల మేరకు ప్రభుత్వం తరపున యాత్రికులు తప్పనిసరిగా టీకాలు వేయించు కోవాలని సూచించారు.హజ్ యాత్రకు బయలుదేరుతున్న వారందరికీ మైనారిటీ శాఖా మంత్రి ఫరూక్ శుభాకాంక్షలు తెలిపారు.

# స్వర్ణాంధ్ర కు అండగా ఉండండి

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా ప్రత్యేకంగా రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. నేడు మీరు సాయం చేసి నిలబెడితే... రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని అండగా నిలవాలని 16వ ఆర్థిక సంఘాన్ని సీఎం కోరారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన 93 కేంద్ర పథకాల్లో 72 తిరిగి ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్ర పురోగతిపై ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంసలు కురిపించింది. దీనిపై ప్రధానికి వివరించారా అని 16 ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియా ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఫోటో ఎగ్జిబిషన్‌లో ప్రధానంగా పోలవరం ప్రాజెక్ట్, బనకచర్ల ప్రాజెక్ట్ అంశాలను ఉంచారు. అలాగే అమరావతి నిర్మాణంపై వీడియో ప్రజంటేషన్‌ను 16వ ఆర్థిక సంఘానికి చూపించారు. ఆపై రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా దిగజారింది, ఏ విధంగా రాష్ట్రానికి 16వ సంఘం సాయం



చేయాల్సి ఉంది అనే విషయాన్ని సీఎం వివరించారు. అలాగే కేంద్రం ఇచ్చే సాయం మరింత పెంచేలా సిఫార్సులు చేయాలని కోరారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలను వారికి సీఎం వివరించినట్లు తెలుస్తోంది. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై కూడా ఫైనాన్స్ కమిషన్ సభ్యులకు, చైర్మన్‌కు స్పెషన్ ప్రజంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులు, వడ్డీలపై 16వ ఆర్థిక సంఘానికి వివరణ ఇచ్చారు. రాష్ట్ర విభజన వల్ల వచ్చిన నష్టం.. కేంద్ర సాయంపై ప్రధానంగా సీఎం చంద్రబాబు వివరించారు... ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో ఏపీని ఆర్థికంగా ఆదుకోవాల్సిన పరిస్థితిపై సీఎం చంద్రబాబు ప్రెజెంటేషన్ ఇచ్చారు.. గ్రామీణాభివృద్ధి.. పంచాయితీ రాజ్.. మున్సిపల్ శాఖలకు సంబంధించి కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సిఫార్సు చేయాల్సిందిగా సీఎం కోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం చేస్తోన్న సాయంతో కొంతముందుకు వెళుతున్నా.. గతంలో చేసిన అప్పులు, వాటికి అవుతున్న వడ్డీలతో ప్రగతి రథం ముందుకు కదలడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇక, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్- 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు సీఎం చంద్రబాబు వివరించారు.. విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను వివరించారు. గత ఐదేళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని కోరారు సీఎం చంద్రబాబు నాయుడు.. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, మంత్రి లోకేష్ ఈ పాల్గొన్నారు.

# వాట్సాప్ గవర్నెన్స్‌కు ఆర్థిక సంఘం ప్రశంస

**అమరావతి, ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:** వాట్సప్ గవర్నెన్స్‌కు హ్యాట్సాఫ్ చెప్పిన చైర్మన్, కమిషన్ సభ్యులు సీఎం చంద్రబాబు 16వ ఆర్థిక సంఘానికి ప్రభుత్వం తీసుకొచ్చిన వివిధ అంశాలపై వివరణ ఇచ్చారు. అనంతరం ఆయా అంశాలపై ఆర్థిక సంఘం తమ అభిప్రాయాలు చెప్పింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ పై చైర్మన్ తో పాటు కమిషన్ సభ్యులు ప్రశంసలు కురిపించారు. వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకువెళ్లారా అని సీఎంను పనగారియా అడిగారు. ఇంకా లేదని, వచ్చే నెలలో ప్రధానితో భేటీ సందర్భంగా ఆయనకు ఈ ప్రాజెక్ట్‌పై వివరిస్తామని సీఎం తెలిపారు. ప్రభుత్వ సేవలకు కార్యాలయాలకు వెళ్లే అవసరం లేకుండా ప్రతి ఒక్కరూ వాట్సాప్ ద్వారా సేవలు పొందే పరిస్థితి తీసుకువస్తున్నామని, రానున్న రోజుల్లో 1000 సేవలు అందిస్తామని సీఎం ఈ సందర్భంగా చెప్పారు. ఒక ముఖ్యమంత్రి స్వయంగా ఆర్థిక అంశాలపై ప్రజెంటేషన్ ఇవ్వడం తమను ఎంతో ఆశ్చర్య పరిచిందని, వృద్ధి గణాంకాలపై ఇంత లోతుగా విశ్లేషించడం, కేంద్ర సాయం పొందేందుకు చేస్తున్న ప్రయత్నాలను పనగారియా ప్రశంసించారు. మరోవైపు 30 ఏళ్ల క్రితం తాను హైదరాబాద్ వెళ్లిన నాటికి... నేటికీ ఎంతో అభివృద్ధి చెందిందని.. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ వల్లే సాధ్యమైందని ఆర్థిక సంఘం సభ్యురాలు అన్నెజార్జ్ మాథ్యూ అన్నారు. అమరావతి కూడా అదే స్థాయిలో చంద్రబాబు అభివృద్ధి చేస్తారనే నమ్మకం ఉందన్నారు.

# డోన్ హెడ్ పోస్ట్ మాస్టర్ పద్మావతమ్మకు పోస్టల్ రాష్ట్రస్థాయి పురస్కారం.



**ఆంధ్రప్రగతి డోన్ ఏప్రిల్ 16:** రాష్ట్ర పోస్టల్ ఉద్యోగ సంఘాలరాష్ట్ర ఉపాధ్యక్షులుఅలా లక్ష్మీకాంతారెడ్డిఆధ్వర్యంలో ఇన్చార్జి పోస్టుమాస్టర్ నాగరాజు అధ్యక్షతనడోన్ హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు రాష్ట్ర ఉద్యోగ సంఘాల మాజీ ఉపాధ్యక్షులు ఆలా లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో కర్నూల్ రివిజన్ నుండి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉద్యోగ పురస్కారం తిరుపతిలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి పురస్కారాల కార్యక్రమంలో డోన్ నుండి పోస్ట్మాస్టర్ పద్మావతమ్మ అవార్డు పురస్కారమును అందుకున్న సందర్భంలో పురస్కరించుకుని డోన్ పోస్ట్ ఆఫీస్ నందు ఇన్చార్జి పోస్టుమాస్టర్ నాగరాజు అధ్యక్షతన మెమొంటో సన్మానంతో సన్మానం గావించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ ఉమ్మడి జిల్లాల ఉద్యోగ సంఘాల మాజీ అధ్యక్షులుకాంత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు పోస్టల్ ఉద్యోగులు రాజేష్ నాయక్ రామ శివయ్య మహేష్ వెంకటేష్ ఏబీపీఎం లక్ష్మిబిపిఎం సంఘాల నాయకులుచంద్రకాంత్ పోస్ట్ మాన్ వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్టే నిరాకరణ.!

(మొదటి పేజి తరువాయి)

ఈ చట్టం జాతీయస్థాయి పరిణామాలను కలిగి ఉందని, ఈ పిటిషన్లను హైకోర్టుకు రిఫర్ చేయొద్దని మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. వక్ఫ్ బై యూజర్ అనేది ఎప్పటినుంచో అమల్లో ఉన్న పద్ధతి అని మరో న్యాయవాది హుజేఫా అహ్మదీ వెల్లడించారు. మరోపక్క.. ప్రభుత్వం ఏర్పాటు- చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్రం కోర్టుకు వెల్లడించింది. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఇటీవల మోదీ సర్కారు ఆమోదించిన వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల పై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో 10 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్, టీఎంసి ఎంపీ మహువా మొయిత్ర, ఎస్పీ ఎంపీ జియా ఉర్ రెహమాన్, అర్జేడి ఎంపీ మనోజ్ కుమార్ ఝ, ఆప్ ఎమ్మెల్యే అమనాతుల్లా ఖాన్, మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హాసన్, వైసీపీ, డిఎంకె, టీవికె అధినేత విజయ్, సిపిఐ సహా కొన్ని ముస్లిం సంఘాలు ఉన్నాయి. ఇక, పిటీషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. మరోవైపు వక్ఫ్ బోర్డు సవరణ చట్టంను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణకు ముందు తమ వాదనలు కూడా వినాలని పలు రాష్ట్రాలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషన్లు దాఖలు చేసిన రాష్ట్రాల్లో అస్సాం, రాజస్థాన్, ఛత్తీస్‌ఘఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. వీరంతా ఈ చట్టాన్ని సమర్ధిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇక, కపిల్ సిబాల్ వాదనల ప్రకారం పార్లమెంటు చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాలలో తలదూర్చారని కపిల్ సిబాల్ అత్యున్నత న్యాయంస్థానం ముందుకు తీసుకెళ్లారు. ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని కపిల్ సిబాల్ అన్నారు.

# మద్యం కుంభకోణం కేసులో రాజ్ కసిరెడ్డికి సిట్ నాలుగోసారి నోటీసులు

అమరావతి, **ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:** మద్యం కుంభకోణం కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి (రాజ్ కసిరెడ్డి)కి ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) నోటీసులు జారీ చేసింది. ఈ నెల 19వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. ఇదివరకే సిట్ ఆయనకు మూడుసార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ హాజరు కాకపోవడంతో మరోసారి నోటీసులు పంపింది.ఈ కుంభకోణానికి సంబంధించి హైదరాబాద్ నగరంతో పాటు పలు ప్రాంతాల్లో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆయన బంధువుల ఇళ్లు, కార్యాలయాల్లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆయన పెట్టుబడులకు సంబంధించిన వివరాలను సేకరించారు. ఆయన పెట్టుబడులు పెట్టిన సినీ పరిశ్రమకు చెందిన వారిని కూడా సిట్ అధికారులు విచారించనున్నట్లు సమాచారం.కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి నల్లధనాన్ని వైట్‌గా మార్చుకునేందుకు సినిమాల నిర్మాణం చేపట్టినట్లు దర్యాప్తులో సిట్ అధికారులు గుర్తించారు. చిత్ర నిర్మాణ సంస్థను నెలకొల్పి ఒక పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మించారని వెల్లడైంది. 2023 జూన్ 29న విడుదలైన ఈ సినిమాకు కథను కూడా తానే సమకూర్చినట్లు టైటిల్స్‌లో పేర్కొన్నారు. ఈ సినిమా నిర్మాణానికి అయిన వ్యయం ఎంత, నిధులు ఎక్కడి నుంచి సేకరించారు, ఏయే రూపాల్లో చెల్లింపులు జరిపారనే అంశాలపై సిట్ ఇదివరకే వివరాలు సేకరించింది.

# నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వండి

(మొదటి పేజి తరువాయి)

కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరఫున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు-, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని.. ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని.. చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి హెచ్చరించారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లు- కొట్టేసినందుకు సీఎస్ సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎస్‌ను కాపాడాలనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. పునరుద్ధరణ ఎలా చేస్తారు? ఎంతకాలంలో చేస్తారు? జంతు జాలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ సుప్రీంకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడటానికి మేము ఇక్కడ ఉన్నాం. అధికారుల అనుమతి లేకుండా ఎన్ని చెట్లను నరికివేశారో అనే ఆందోళన మాత్రమే ఉంది. చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి. మేము బుల్డోజర్ ఉనికి, 100 ఎకరాల అడవిని తొలగించడం గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నాం. మీరు నిర్మించాలనుకుంటే, మీరు అనుమతులు తీసుకొని ఉండాలి అని జస్టిస్ అన్నారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిసితి, తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి, ఐటి పార్కు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను కోర్టుకు చెప్పారు. అయితే వంద ఎకరాల్లో జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చాలన్న విషయం పైనే మేము దృష్టి సారించాలని అంటున్నామని జస్టిస్ గవాయ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం.ఆ భూముల్లో ఉన్న జంతుజాలాన్ని ఎలా సంరక్షిస్తారో చెప్పాలన్నారు. ఆర్టికల్ 142 కింద పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం. పునరుద్ధరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, మీ అధికారులను తాత్కాలికంగా జైలుకు పంపిస్తాం అని కఠినంగానే అన్నారు. 100 ఎకరాల్లో జరిగిన నష్టం కారణంగా ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించేందుకు అవసరమైన తక్షణ చర్యలను పరిశీలించి, అమలులోకి తీసుకురావాలని తెలంగాణ వన్యప్రాణి సంరక్షణాధికారిని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. పునరుద్ధరణ ఎలా చేస్తారు, ఎంత కాలంలో చేస్తారు, జంతు జలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి విచారణను మే 15కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

# ఏపీ రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల

అమరావతి, **ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:** ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీగా ఉన్న ఒక రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించింది. వైసీపీ తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఉన్న వి. విజయసాయి రెడ్డి తన పదవికి రాజీనామా చేయడంతో ఈ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం ప్రక్రియను ప్రారంభించింది.

విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, ఉప ఎన్నికకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలో వెలువడనుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఈ నెల (ఏప్రిల్) 29వ తేదీ వరకు దాఖలు చేయవచ్చని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. దాఖలైన నామినేషన్లను ఏప్రిల్ 30వ తేదీన అధికారులు పరిశీలిస్తారు. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి మే 2వ తేదీ వరకు గడువు విధించారు. అనంతరం, మే 9వ తేదీన ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. పోలింగ్ ప్రక్రియ ముగిసిన వెంటనే, అదే రోజు (మే 9) సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టి, ఫలితాన్ని వెల్లడిస్తారు.

# ఎపి ఫైబర్ నెట్ ప్రక్షాళన

## తిష్టవేసుకున్న 500 మందిఉద్యోగుల తొలగింపు

అమరావతి, **ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:** ఏపీ ఫైబర్ నెట్‌కు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిని ప్రక్షాళనేసే దిశగా చర్యలకు దిగింది. ఫైబర్ నెట్‌లో దాదాపు 500 మంది ఉద్యోగులను తొలగించింది. సూర్య ఎంటర్‌ప్రైజెస్ ద్వారా నియమించిన వారందరు కూడా ఈ నెలాఖరుకు ఫైబర్ నెట్ నుంచి బయటకు వెళ్లనున్నారు. ఇక ముందు ఎటువంటి పొడిగింపు ఉండబోదని కూడా సంస్థ యాజమాన్యం స్పష్టం చేసింది. వైసీపీ నేతలు చెప్పిన వారినందరినీ గతంలో అప్పటి యాజమాన్యం ఫైబర్ నెట్‌లో చేర్చుకుంది. పులివెందుల, కడప జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వారిని ఉద్యోగులుగా చేర్చిన అంశంపై తీవ్రవిమర్శలు వచ్చాయి. అప్పనంగా ఇందులో సేదదీరుతున్న వారిపై దృష్టిసారించిన కూటమి ప్రభుత్వం దాదాపు 500 మందిని ఫైబర్ నెట్ నుంచి తొలగించింది. గత టీడీపీ హయాంలో అతి తక్కువ ధరకు కేబుల్, నెట్, ఫోన్ సేవలను ప్రభుత్వం అందించింది. తక్కువ ధరకే నెట్ రావడంతో ఏపీలో పెద్ద సంఖ్యలో కనెక్షన్లు తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ ఫైబర్ నెట్‌ను అన్ని విధాలుగా నిర్వీర్యం చేశారని ఆరోపణలు వచ్చాయి. వైసీపీ హయాంలో పెద్దల అండదండలతో అనేక మంది ఫైబర్ నెట్‌లో చోటు పొందారు. ఇష్టారాజ్యంగా అవినీతికి పాల్పడడంతో పాటు,పీకల్లోతు అప్పులో కూరుకుపోవడంతో పాటు- కనెక్షన్లు కూడా గణనీయంగా తగ్గిపోయాయి.దీంతో ఇందులో జరిగిన అక్రమాలను బయటపెట్టేందుకు విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.5400 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరుగగా.. దాదాపు రూ.500 కోట్లు- అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయ్యింది. వైసీపీ హయాంలో నియమితులైన ఉద్యోగులు కార్యాలయానికి రాకున్నా, వారికి జీతాలు మాత్రం చెల్లించేవారు. ఈ విషయం కూడా విచారణలో బయటపడింది. ఈ క్రమంలో గత ప్రభుత్వంలో నియమితులైన వారందరినీ పూర్తిగా ఉద్యోగాల నుంచి తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బీఆర్ గవాయ్

(మొదటి పేజి తరువాయి)

కేజీ బాలకృష్ణన్ తర్వాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవి చేపడుతున్న రెండో దళిత జడ్జి జస్టిస్ గవాయ్. ఆయన మహారాష్ట్రలోని అమరావతికి చెందినవారు. మహారాష్ట్ర హైకోర్టు జడ్జిగా పనిచేసిన రాజా భోన్సాలేతో కలిసి పనిచేశారు. బాంబే హైకోర్టులో 1987 నుంచి 1990 మధ్య కాలంలో న్యాయవాదిగా విధులు నిర్వర్తించారు. 2000 సంవత్సరంలో ప్రభుత్వ ప్లీడరు, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు.2003లో హైకోర్టులో అదనపు జడ్జి బాధ్యతలను స్వీకరించారు. 2005లో పూర్తిస్థాయి జడ్జిగా నియమితులయ్యారు. 2019లో ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు.

# ఉర్దూ దేశీయ భాషే -దానిని తిరస్కరించే అధికారం లేదు

## ఓ కేసులో సుప్రీం కోర్టు స్పష్టీకరణ




న్యూఢిల్లీ, ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:
సైన్‌బోర్డులకు ఉర్దూ భాషను వాడడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. మహారాష్ట్రలోని ఓ మున్సిపల్ కౌన్సిల్‌కు ఉర్దూ భాషలో రాసిన సైన్ బోర్డు ఉండడాన్ని కోర్టు అంగీకరించింది. జస్టిస్ సుధాన్షు దూలియా, కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పు ఇచ్చింది. ఉర్దూ, మరాఠీ భాషకు రాజ్యాంగం ప్రకారం ఒకే రకమైన హోదా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. కేవలం మరాఠీ మాత్రమే వాడాలన్న వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వర్షతై సంజయ్ బగడే అనే వ్యక్తి దాఖలు చేసిన పిటీ-షన్‌ను కోర్టు కొట్టివేసింది. పాటూరు పట్టణంలో ఆయన మాజీ కౌన్సిలర్. పాటూరు మున్సిపల్ కౌన్సిల్ నేమ్‌బోర్డును ఉర్దూలో రాయడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. ఉర్దూ భాష పుట్టింది ఇండియాలోనే అని, కానీ ఆ భాష ముస్లింలకు సొంతమైందని కోర్టు పేర్కొన్నది. హిందువులకు హిందీ భాషను, ముస్లింలకు ఉర్దూ భాషను బ్రిటీ-ష్ పాలకులు అంటగట్టారని కోర్టు తెలిపింది. అయితే ఉర్దూ భాష గురించి చర్చించే సందర్భం ఇది కాదు అని, కానీ హిందీ, ఉర్దూ భాషలు మిక్స్ అయ్యాయని, హిందీ భాష ఎక్కువ శాతం సంస్కృత భాషగా.. ఉర్దూ భాష పర్షియన్ భాషగా గుర్తింపు తెచ్చుకున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. కానీ బ్రిటీష్ పాలకులు మతం ఆధారంగా రెండు భాషలను విభజించినట్లు అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. ఇప్పుడు హిందీ భాషను హిందువుల భాషగా, ఉర్దూ భాషను ముస్లింల భాషగా అర్థం చేసుకుంటున్నారని కోర్టు తెలిపంది. చాలా దయనీయమైన పరిస్థితి ఎదురైందని, వాస్తవానికి ఐకమత్యం నుంచి విభజన ఏర్పడిందని కోర్టు పేర్కొన్నది. ఉర్దూ భాషకు ఇండియాలో ఆనవాళ్లు ఉన్నాయని, ఒక మతానికి ఆ భాషను ఆపాదించలేమని కోర్టు తెలిపింది. ఉర్దూ భాషను ఓ ఏలియన్‌గా భారతీయులు చూస్తున్నారని, కానీ ఇది నిజం కాదు అని, మరాఠీ.. హిందీ భాషల తరహాలోనే ఉర్దూ భాష కూడా ఇండో-ఆర్యన్ లాంగ్వేజే అని కోర్టు తెలిపింది. ఉర్దూ భాష ఈ నేలపైనే పుట్టినట్లు కోర్టు చెప్పింది. ఆ భాష ఇక్కడే అభివృద్ధి చెంది, వర్ధిల్లినట్లు కోర్టు పేర్కొన్నది. శతాబ్దాల నుంచి ఆ భాష మరింత పదునెక్కిందని, ఎంతో మంది కవులకు చాలా ఇష్టమైన భాషగా మారినట్లు- కోర్టు వెల్లడించింది. మహారాష్ట్ర లోకల్ అథారిటీ లాంగ్వేజ్ యాక్టు 2022 ప్రకారం ఉర్దూ భాషను వాడరాదు అని పిటీ-షనర్ కోర్టులో వాదించారు. కానీ ఆ చట్టం ప్రకారం ఉర్దూను నిషేధిత భాషగా చూడలేమని సుప్రీంకోర్టు చెప్పింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్రకారం మరాఠీ, ఉర్దూ భాషలు ఒక్కటే అని కోర్టు పేర్కొన్నది.

# 30న సింహాచలం అప్పన్న చందనోత్సవం

## కటుఉంబ సమేతంగా చంద్రబాబు హాజరు -స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సిఎం



విశాఖపట్నం, ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:
సింహాచలం దేవాలయంలో 30న చందనోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు-దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఈ వేడుకకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబసమేతంగా రానున్నట్లు ఆయన తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా అనేక ఆలయాలను పట్టించుకోలేదని, చందనోత్సవానికి ఈసారి చిన్న పొరపాటు- కూడా జరగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవం ఏర్పాట్లపై ముగ్గురు మంత్రులు, అధికారులతో మంత్రి ఆనం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయ ఏర్పాట్లు-, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. 30న జరగనున్న చందనోత్సవానికి సీఎం చంద్రబాబు కుటుంబ సమేతంగా హాజరవుతారు. ప్రభుత్వం తరఫున ఆయన పట్టు-వస్త్రాలు సమర్పించనున్నారు. చందనోత్సవాన్ని ఈ సంవత్సరం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించబోతుంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 7 గంటల లోపు క్యూలైన్లో ఉన్న భక్తులందరికీ స్వామివారి దర్శనం కల్పిస్తాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులు 30 శాతం పెరిగారు. చాలా వాటిని రాష్ట్ర పండగలుగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవాలయాల్లో చాలా తప్పిదాలు జరిగాయి. ఆలయాల అంతరాలయంలోకి వెళ్లి మరీ కొంతమంది వీడియోలు తీసుకున్న ఘటనలు ఎన్నో జరిగాయి. ఇలా అంతరాలయంలో వీడియోలు తీయటం చాలా అరిష్టం. ఇలాంటి చేష్టలు వైసీపీ వాళ్లకే చెల్లుతాయి. ఈసారి చందనోత్సవంలో స్వామివారి దర్శనానికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్లు అనుమతించడం లేదని మంత్రి స్పష్టం చేశారు.

# పోర్న్‌సైట్లకు అశ్లీల వీడియోల సరఫరా

## అమ్మాయిలను ట్రాప్ చేసి వీడియోల చిత్రీకరణ గుంతకల్లు కేంద్రంగా ముగ్గురు వ్యాపారం

## గుట్టురట్టు చేసిన 'ఈగల్' పోలీసులు




గుంటూరు ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి: అశ్లీల వెబ్‌సైట్లకు వీడియోలు సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసినట్లు- 'ఈగల్' చీఫ్ ఆకే రవికృష్ణ తెలిపారు. ముగ్గురు నిందితులను గుంటూరులో పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. అశ్లీల వెబ్‌సైట్లకు నిందితులు వీడియోలను అందిస్తున్నారు. క్రిప్టో కరెన్సీ ద్వారా చెల్లింపులు చేస్తున్నారు. గుంతకల్లుకు చెందిన లూయిస్ కాల్ సెంటర్ నడుపుతూ అక్కడ పనిచేస్తున్న వారితో బలవంతంగా అశ్లీల వీడియోలు చిత్రీకరిస్తున్నాడు. వాటిని నిషేధిత వెబ్‌సైట్లకు విక్రయిస్తున్నాడు. సైప్రస్ దేశానికి చెందిన సైట్ నిర్వాహకులు ఆన్‌లైన్ చెల్లింపులు చేస్తున్నారు. లూయిస్‌తో పాటు- శ్రీకాకుళానికి చెందిన గణేశ్, జ్యోత్స్నలను అరెస్ట్ చేశాంఅని రవికృష్ణ తెలిపారు. అమ్మాయిలను ట్రాప్ చేసి ముగ్గులోకి దింపేవారు... అమ్మాయిల న్యూడ్ వీడియోలను బ్యాన్ చేసిన పోర్న్ వెబ్ సైట్లకు అమ్ముకుంటూ లక్షలకు లక్షలు సంపాదించేవారు... ఇలాంటి ఓ దుర్మార్గపు గ్యాంగ్ ఆట కట్టించారు సైబర్ సెక్యూరిటీ పోలీసులు.
పల్లె గణేష్, తులగపు జ్యోత్స్నది శ్రీకాకుళం జిల్లా పాతపట్నం. ఉద్యోగం కోసం బెగళూరు వెళ్లారు. వీరికి అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన లూయిస్ తో పరిచయం ఏర్పడింది. లూయిస్ గుంతకల్లులో కాల్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. ముగ్గురూ కలిసి ఈజీగా డబ్బు సంపాదించడంపై దృష్టిపెట్టారు. పోర్న్ వెబ్ సైట్లకు అమ్మాయిల వీడియోలు అమ్మితే భారీగా డబ్బులు వస్తాయని భావించారు. అంతే అప్పటినుంచి అమాయక అమ్మాయిలను ట్రాప్ చేయడం మొదలుపెట్టారు. కాల్ సెంటర్ కు వచ్చే అమ్మాయిలను మాయమాటలు చెప్పి ట్రాప్ చేసేవాడు. గణేష్, జ్యోత్స్నలు కూడా బెంగళూరులో అమ్మాయిలను ట్రాప్ చేసేవారు. వీళ్లు ఒక స్టూడియో సెటప్ కూడా ఏర్పాటు చేసుకున్నారు. తమ ట్రాప్ లో పడిన అమ్మాయిలతో న్యూడ్ వీడియోలు తీసేవారు. సైప్రస్ కు చెందిన ఎక్స్ యాంపస్టర్ అనే పోర్న్ వెబ్ సైట్ తో లింక్ పెట్టుకున్నారు. ఈ పోర్న్ సైట్ ఇండియాలో బ్యాన్ చేశారు. అయితే వీరు మాత్రం యూఆర్ఎల్ లింక్ ద్వారా పోర్న్ వెబ్ సైట్ లోకి అమ్మాయిల న్యూడ్ వీడియోలను పంపించేవారు. ఈ వెబ్ సైట్ లో లైవ్ వీడియోలను కూడా పెట్టేవారు. ఇలా అమ్మాయిల న్యూడ్ వీడియోలు, లైవ్ లో న్యూడ్ వీడియోలు పెట్టడం ద్వారా భారీగా సంపాదించేవారు. అయితే సైబర్ సెక్యూరిటీ- పోలీసులకు వచ్చిన సమాచారంతో అలర్ట్ అయ్యారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల దర్యాప్తులో భయంకరమైన నిజాలు బయటపడ్డాయి. డబ్బులకోసం అమ్మాయిలను ట్రాప్ చేస్తున్నారని, వారి న్యూడ్ వీడియోలను లైవ్ లో పెట్టేందుకు ఏకంగా స్టూడియో ఏర్పాటు చేశారని దర్యాప్తులో తేలింది. ఇప్పటికే ఎక్స్ యాంపస్టర్ పోర్న్ వెబ్ సైట్ లో అనేక వీడియోలు, అమ్మాయిలతో లైవ్ లు కూడా ఇచ్చినట్లు- పోలీసులు చెబుతున్నారు. అమ్మాయిల అశ్లీల వీడియోలు పెట్టడం ద్వారా నిందితులు గణేష్, జ్యోత్స్న, లూయిస్ లు లక్షల్లో సంపాదించారని పోలీసుల విచారణలో తేలింది. గణేష్, జ్యోత్స్నలు 16 లక్షలు, లూయిస్ 11 లక్షలు పోర్న్ వీడియోలు సంపాదించినట్లు సైబర్ సెక్యూరిటీ- పోలీసులు గుర్తించారు. ఈ డర్టీ గ్యాంగ్ ఎంతమంది అమ్మాయిలను ట్రాప్ చేసి న్యూడ్ వీడియోలను పోర్న్ వెబ్ సైట్లలో అప్ లోడ్ చేశారో గుర్తించే పనిలో పడ్డారు. సైబర్ మోసాలకు గురైనవారు వెంటనే 1930ను సంప్రదించాలని సూచిస్తున్నారు..

# జగన్ హెలి కాప్టర్ వ్యవహారం పైలెట్, కో పైలట్ల విచారణ



అనంతపురం ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనలో హెలికాప్టర్ వివాదంలో ఏపీ పోలీసులు చాలా సీరియస్‌గా ముందుకెళ్తున్నారు. జగన్.. పాపిరెడ్డిపల్లి పర్యటనలో జనం పెద్దఎత్తున దూసుకురావడంతో హెలికాప్టర్ దెబ్బతింది. దీంతో వీఐపీని అందులో తీసుకెళ్లలేమని పైలట్లు చెప్పారు. దీంతో జగన్ రోడ్డు మార్గాన బెంగళూరుకు వెళ్లారు. అయితే, ఇందులో నిజానిజాలెంత అనే దానిపై విచారణ చేపట్టారు. ఈ అంశంపై విచారణకు రావాలని పైలట్ అనిల్ కుమార్, కో పైలట్ శ్రేయస్ జైన్ కు నోటీసులు ఇచ్చారు. పోలీసుల నోటీసుల మేరకు బుధవారం చెన్నేకొత్తపల్లి పోలీసుల ఎదుట కోపైలట్ శ్రేయస్ జైన్ హాజరయ్యారు. కో పైలట్ ని డీఎస్పీ , సీఐలు సుదీర్ఘంగా విచారించారు. సుమారు 3 గంటల పాటు-.. 100 ప్రశ్నలు అడిగినట్టు తెలుస్తోంది. కుట్ర కోణం గురించి లోతుగా ఆరాతీశారు. టూవే బుకింగ్ చేసుకున్న సమయంలో హెలికాప్టర్ కు అర్ధాంతరంగా ఎందుకు ఫ్లై చేశారన్న కోణంలో ప్రశ్నలు అడిగినట్టు- తెలుస్తోంది. అయితే మెయిన్ పైలట్ ను విచారణకు పిలిచే యోచనలో ఉన్నట్టు- సమాచారం. రేపు పైలట్ అనిల్ కుమార్ కు నోటీ-సులు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. పైలట్ అనిల్ కుమార్ తో పాటు థర్డ్ పార్టీ టికెటింగ్ ఏజెన్సీ చిప్సన్ ఏవియేషన్ కంపెనీ కి కూడా నోటీ-సులు ఇస్తారని పోలీసు వర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రజల వల్ల హెలికాప్టర్ దెబ్బతిందా? లేకపోతే ఇక వేరే కారణమని ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు ఆరా తీసినట్టు- సమాచారం. చాపర్ అర్ధాంతరంగా వెనక్కి వెళ్లడంపై కో పైలట్ చెప్పిన అంశాలను రికార్డ్ చేశారు. ఏ నిబంధన ప్రకారం అలా వెళ్లాల్సి వచ్చిందో వివరణ కోరారు. ఃఊర లిస్ట్ ప్రకారం వెళ్లినట్లు- పోలీసులకు సమాధానం ఇచ్చిన కో పైలట్.. ప్యాసింజర్ సైడ్ విండో క్రాక్ ఇవ్వడంపై కూడా వివరాలు తెలుసుకున్నారు. విచారణ మొత్తం వీడియో రికార్డింగ్ చేశారు. అయితే ఈ వ్యవహారం ఇంకా ఎంత దూరం వెళ్తుందన్నది చూడాలి.. మరోవైపు.. దీనిపై రాజకీయ ఆరోపణలు, విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి..

# శ్రీశైలం దారిలో వన్యప్రాణుల రక్షణ

## వాహనాలపై నిషేధంతో సత్ఫలితాలు

శ్రీశైలం, ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:
నల్లమల అటవీ ప్రాంతమైన హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై రాత్రివేళ ప్రయాణలను నిషేధించిన తరవాత సత్ఫలితాలు ఇస్తున్నాయని స్థానికులు అంటున్నారు. వాహనాల వేగం నిరోధించాలని అన్నారు. ఇక్కడ వాహనాల వేగం కారణంగా అటవీ జంతువులు వాటి కింద పడి చనిపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. దీంతోపాటు రాత్రివేళ ఈ మార్గంలో వాహనాల రాకపోకలపై నిషేధం విధించారు. అటవీ ప్రాంతంలో జాతీయ రహదారిపై వేగంగా వెళుతున్న వాహనాల వల్ల పలు వన్యప్రాణులు మరణించిన నేపథ్యంలో కొత్తగా వాహనాల వేగనియంత్రణకు చర్యలు తీసుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఇటీవల స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, వైద్యులు, ఇంజనీర్లతో జరిపిన వన్యప్రాణుల సర్వేలో వెల్లడైన వాస్తవాలతో ఇకనుంచి వన్యప్రాణుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. దీంతోపాటు రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు నల్లమల అటవీ ప్రాంతం గుండా వెళ్లే జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిషేధించాలని నిర్ణయించారు. అభయారణ్యంలో రోడ్డు ప్రమాదాల బారినుంచి వన్యప్రాణుల పరిరక్షణ కోసం హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాలు 40 కిలోమీటర్ల వేగం కంటే ఎక్కవగా నడపరాదని తెలంగాణ సర్కారు ఆదేశాలు జారీ చేసింది.

# బెంగగాల్ అల్లర్లలో ముగ్గురు మృతి

## పదిలక్షల చొప్పన సిఎం ఎక్స్‌గ్రేషియా ప్రకటన

కోల్‌కతా, ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి: వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లతో గత కొద్ది రోజులుగా బెంగాల్ అట్టుడుకుతోంది. వక్ఫ్ చట్టాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున ముస్లింలు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. పలు చోట్ల హింస చెలరేగడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయాలయ్యాయి. ఇక పోలీస్ బలగాలు రంగంలోకి దిగి లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టారు. అయినా కూడా అక్కడక్కడ అల్లర్లు కొనసాగుతూనే ఉన్నాయి. ఇక నిరసనకారులు వాహనాలను తగలబెట్టారు. ఇదిలా ఉంటే ముర్షిదాబాద్ హింసలో మరణించిన ముగ్గురు వ్యక్తుల కుటుంబానికి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సాయం ప్రకటించారు. రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను మమత ప్రకటించారు. ఇక అల్లర్లు కారణంగా వందలాది హిందూ కుటుంబాలు ఇళ్లను వదిలి వేరే చోట ఆశ్రయం పొందుతున్నారు. ఇక హింసకు పాల్పడిన 150 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదిలా ఉంటే వక్ఫ్ చట్టాన్ని బెంగాల్‌లో అమలు చేయబోమని ఇప్పటికే సీఎం మమతా బెనర్జీ ప్రకటించారు. కానీ అల్లర్లు ఆగలేదు. తాజాగా బుధవారం నేతాజీ ఇండోర్ స్టేడియంలో ముస్లిం మతాధికారులు, ఇమామ్‌లు, ముజ్జిన్‌లు, ముస్లిం మేధావులతో మమతా బెనర్జీ అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల బాధ్యతను కోల్‌కతా మేయర్, ముస్లిం సమాజానికి చెందిన సీనియర్ టీఎంసీ నేత ఫిర్హాద్ హకీమ్‌కు అప్పగించారు. శాంతిని నెలకొల్పేందుకు ముస్లిం పెద్దలతో మమత చర్చించనున్నారు.

# వ్యవసాయరంగంలో ఎఐ వినియోగం

## చీడపీడులు,ప్రకృతి వైపరీత్యాల్లో రైతులకు హెచ్చరిక

## అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి: వ్యవసాయ రంగంలో ఎఐ వినియోగం చాలా అవసరమని, ఈ దిషా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు , డైరెక్టర్ గోపి తదితరులతో సచివాలయంలో మంత్రి సమీక్షించారు. ఈ సంవత్సరం చేపట్టబోయే వివిధ పథకాలలో సాంకేతికత వినియోగించే దిశగా వివిధ సాంకేతిక కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ పంటలలో చీడపీడలను ముందుగానే గుర్తించి, రైతులను ముందుగానే అలర్ట్ ఇవ్వడం, ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు జరిగే పంటనష్టంపై త్వరితగతిన అంచనావేయడం, పంటల కొనుగోళ్లకు సంబంధించి ముందుగానే దిగుబడులు అంచనా వేయడం అదేవిధంగా నమోదైన సాగువిస్తీర్ణాలను ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా సరిపోల్చడం, ఇలా ప్రతీ అంశములోను ఏ.ఐ ని వాడుకొనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని, ఆ దిశగా సాంకేతికతను జోడించి రైతులకు మేలు చేసే సాంకేతిక కంపెనీలతో తమ ప్రభుత్వం కలిసి పనిచేస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఉపగ్రహ ఛాయాచిత్రాల డాటాను వివిధ అవసరాలకు వాడుకొనే విధంగా వ్యవసాయ మరియు ఉద్యాన విశ్వవిద్యాలయాలను కూడా భాగస్వాములను చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన ఇక్రిశాట్ మరియు అగ్రివాస్ కంపెనీ ప్రతినిధులు వివిధ రాష్ట్రాలలో సాంకేతికతను వినియోగించి వారు అమలు చేస్తున్న పథకాలను తెలియజేశారు. ముఖ్యంగా చీడ పీడ లను ముందే గుర్తించి ।శస ÷ఔశసగ ÷ూష।ప ద్వారా రైతులను అప్రమత్తం చేయడం, దిగుబడుల అంచనా, సర్వేనెంబర్ వారీగా సాగైన విస్తీర్ణం, మున్నగునవి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ??వ్యవసాయకార్యదర్శి గారు మాట్లాడుతూ, ఆయా కంపెనీలు సాంకేతిక సామర్థం, అమలు తీరు మరియు అవసరమయ్యే నిధులు, రైతులకు కలిగే ప్రయోజనం గురించి ।షశ ÷ఔసి।-ష స।÷ఎసష సమర్పించాల్సిందిగా ఆదేశించారు. గౌరవ వ్యవసాయశాఖ మంత్రి వర్యులు మాట్లాడుతూ అన్నింటిని పరిశీలించి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆమోదం మేరకు సదరు కంపెనీలతో కల్సి పనిచేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు.

# వైసిపి సోషల్ మీడియా యాక్టివిస్ట్ అరెస్ట్

గుంటూరు, ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి: వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ పాలేటీ- కృష్ణవేణి హైదరాబాద్‌లో అరెస్ట్ అయ్యారు. పల్నాడు జిల్లా దాచేపల్లి పోలీసులు బుధవారం ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పాలేటీ- కృష్ణవేణిని ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్‌కు ఏపీ పోలీసులు తీసుకువెళ్లారు. ఆ తర్వాత ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్ నుంచి దాచేపల్లి పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించనున్నారు.

----

# చంద్రబాబు వైస్రాయ్ హోటల్ రాజకీయం కట్టిపెట్టాలి

## బలం లేకున్నా జివిఎంసిలో అవిశ్వాస తీర్మానం

## మండిపడ్డ గుడివాడ అమర్‌నాథ్

విశాఖపట్టణం, ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి: జీవీఎంసీలో బలం లేకపోయినా అవిశ్వాస తీర్మానాన్ని కూటమి నేతలు పెట్టారని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. బీసీ మహిళను మేయర్ పీఠం నుంచి దించే ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లపై గత నెల రోజుల నుంచి బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ కార్పొరేటర్లకు విప్ జారీ చేస్తున్నాం.. ఈ నెల 19వ తేదీన జరిగే అవిశ్వాస తీర్మానంలో ఎవరు పాల్గొనకూడదని వెల్లడించారు. అవిశ్వాస తీర్మానం వీగిపోయుదుకు సరిపడ బలం మాకు ఉంది.. వైస్రాయ్ హోటల్ రాజకీయాలకు చంద్రబాబు స్వస్తి పలకాలి అని వైసీపీ నేత గుడివాడ అమర్‌నాథ్ చెప్పుకొచ్చారు. విశాఖ మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ.. మహిళల మీద గౌరవంతో వైఎస్ జగన్ మేయర్ గా నాకు అవకాశం కల్పించారు.. బీసీ జనరల్ అయినా సరే యాదవ మహిళకు మేయర్ గా అవకాశం ఇచ్చారు.. యాదవులకు వైఎస్ జగన్ పెద్దపీట వేశారని పేర్కొన్నారు. యాదవుల కోరిక మేరకు భవన నిర్మాణం కోసం 50 సెంట్లు- స్థలాన్ని కేటాయించారు.. కీలకమైన పదవులు యాదవులకు కట్టబెట్టారు.. కుట్ర కుతంత్రాలతో యాదవ వర్గానికి చెందిన మహిళను పదవి నుంచి దించేయాలని చూడడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించింది. యాదవుల కన్నీరు మంచిది కాదంటూ గతంలో ఎమ్మెల్యే వంశీ చెప్పారు.. ఇప్పుడు యాదవుల కన్నీరు వంశీకి కనిపించడం లేదా అని క్వశ్చన్ చేసింది. సోదర సమానులైన పల్లా శ్రీనివాస్, వంశీ అవిశ్వాసాన్ని ప్రోత్సహించడం ఎంత వరకు సమంజసం అపి హరి వెంకట కుమారి పేర్కొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక







# వైభవంగా కుందన్ సిల్వర్ జ్యువెలరీ ఆభరణాల దుకాణం ప్రారంభం.!

- -నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి.
- -నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి.
- -ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి.
- -టీడీపీ యువనాయకులు ఎన్.ఏం.డి.ఫయాజ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 16:**
నంద్యాల పట్టణం షాపింగ్ మాల్స్ కు పెట్టింది పేరుగా మారిపోతుంది.నంద్యాల జిల్లా కావడంతో మహానగరాలను తలపించే విధంగా షాపింగ్ మాల్స్ వస్తున్నాయి.హైదరాబాద్,చెన్నై,బెంగళూరు తదితర పట్టణాలకు తలదన్నే విధంగా అన్ని రకాల షాపింగ్ మాల్స్ వెలుస్తున్నాయి.ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ,ప్రవేటు ఉద్యోగాలు రాకపోయినా వారికి షాపింగ్ మాల్స్ వరంగా మారిపోయింది.నిరుద్యోగులు నిరాశ పడకుండా స్థానికంగా షాపింగ్ మాల్స్ లో ఉద్యోగాలు రావడంతో ఆనందంగా ఉన్నారు.ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలను బయటి ప్రాంతాల్లో ఉద్యోగాలకు పంపించాలంటే భయపడే పరిస్థితుల్లో స్థానిక మాల్స్ లో అధికంగా మహిళలకు పెద్ద పీట వేయడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది.ప్రస్తుతం బంగారు తులం లక్షరూపాయల దగ్గరికి చేరుకోవడంతో సామాన్య,మధ్య తరగతి ప్రజలు కొనలేని పరిస్థితి.పెళ్లిళ్లకు,శుభకార్యాలయాలకు వెళితే ప్రస్తుత సమాజంలో మనుషుల కంటే వారు ధరించే ఆభరణాలకు విలువ ఇస్తున్న పరిస్థితి.పేద ,మధ్య తరగతి ప్రజలు గతంలో హైదరాబాద్ లాంటి మహానగరాల్లో సిల్వర్ ఆభరణాలకు బంగారు పూత పూయడంతో బంగారు నగలు అన్న విధంగా ఉండే వాటిని ధరించి శుభకార్యాలయాలకు అవసరమయ్యే వాటిని కొనుగోలు చేసేవారు.కొందరికి సాధ్యం కావటం లేదు.ఈ నేపథ్యంలో నంద్యాల ప్రజల అభిరుచులు కనుగొన్న నూనె పల్లె మాజీ కౌన్సిలర్ మంచాల భాస్కర్ రెడ్డి అల్లుడు,సురేంద్ర చౌదరి,అనూష అమీర్,సింహాసేనా రెడ్డి లు కుందన్ సిల్వర్ జ్యువెలరీ ఆభరణాలు దుకాణం ఏర్పాటు చేశారు.బుధవారం కుందన్ సిల్వర్ జ్యువెలరీ ఆభరణాలు దుకాణం ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి,మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి,ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి, టిడిపి యువ నాయకులు ఎన్.ఎం.డి.ఫయాజ్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో తక్కువ ధరలతో పాటు మంచి,మంచి డిజైన్స్ అబ్బారణాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.నాణ్యతతో కూడిన ఆభరణాలు లభించడం విశేషమన్నారు.రాయలసీమలో అనంతపురం తర్వాత రెండ బ్రాంచ్ నంద్యాలలో ఏర్పాటుచేయడం హర్షించవిషయం అన్నారు.ప్రధానంగా మహిళలు మెచ్చే రాక,రకాల మోడల్స్ మహానగరాలకు వెళ్లకుండా నంద్యాలలో దొరకడం అదృష్టం అన్నారు.సమాజంలో అధికశాతం సాఫ్ట్వేర్ ఉద్యోగాల్లో పనిచేస్తున్న వారికి ఎక్కువ బరువు లేకుండా సింపుల్ గా ఉండే ఆభరణాలు,వివిధ మోడల్స్ లభించడం విశేషం అన్నారు.బంగారు ధరలు లక్షకు చేరుకోవడంతో అదే లక్ష రూపాయలు కుందన్ సిల్వర్ జ్యువెలరీ ఆభరణాలు కొనుగోలు చేస్తే బోలెడు వస్తాయని పేర్కొన్నారు.అనంతరం దుకాణం యజమానులు మాట్లాడుతూ నంద్యాల ప్రాంతంలో అధికంగాపేద,మధ్య తరగతి ప్రజలు అధికంగా ఉన్నారని అన్నారు.అందరినీ దృష్టిలో పెట్టుకొని మహానగరాల్లో లభించని కొన్ని ఆభరణాలు ప్రత్యేకంగా చేయించి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.కొనుగోలు చేసిన ఏ వస్తువులైనా ఎక్సేంజ్ సౌకర్యం ఉందని అన్నారు.దుకాణానికి రాలేని వారి కోసం ప్రత్యేకంగా ఆన్లైన్,ఇన్స్టాగ్రామ్,యూ ట్యూబ్ ద్వారా సమాచారం అందిస్తే మీ కు నచ్చిన ఆభరణాలు మీ ఇంటికి వచ్చే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు.ప్రజల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 230 రూపాయల నుంచి లక్ష విలువచేసి ఆభరణాలు అందుబాటులో ఉంటాయని అన్నారు.కుందన్ సిల్వర్ జ్యువెలరీ ఆభరణాలు ఎన్ని రకాలు ఉన్నాయో మాటల్లో చెప్పలేమని




ఒక్కసారి దుకాణంలోకి అడుగుపెడితే ఊహించని రక,రకాల ఆభరణాలు చూసే,కొనుగోలు అదృష్టం మీ సొంతం అవుతుందని అన్నారు.నంద్యాల నియోజకవర్గం లోని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సత్యమేవ జయతే నిరసన.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఏప్రిల్ 16:**
బిజెపి ప్రభుత్వ ఏకపక్ష నిరంకుశ చర్యలలో భాగంగా నేషనల్ హెరాల్డ్ ఆస్తులను ఏకపక్షంగా జప్తు చేయడం మరియు కాంగ్రెస్ అధినాయకులైన శ్రీమతి సోనియా గాంధీ పైన మరియు శ్రీ రాహుల్ గాంధీ పైన మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకుల పైన చార్జి సీట్లు దాఖలు చేయడం జరిగింది. బిజెపి అనుసరిస్తున్న ఇలాంటి కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ ఆదేశాల మేరకు నంద్యాల కాంగ్రెస్ కమిటీ దాసరి చింతలయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ కక్ష సాధింపులు భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను ఇబ్బందులకు గురి చేస్తూ భయభ్రాంతులను చేయటం జరుగుతుంది అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్యాంగాన్ని కాపాడడానికి ఈ దేశంలో ఉన్న ప్రజలను రక్షించడానికి ఎవరు ఎన్ని విధాలుగా భయపెట్టిన భయపడేది లేదు రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం భారతదేశంలో ఉన్న ప్రజలను ఆదుకుంటాం అని తెలియజేశారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకోవడానికే ఇటువంటి కవింపు చర్యలకు పాల్పడుతున్నారని ఇటువంటి చర్యలను ప్రజలకు క్షుణ్ణంగా గమనిస్తున్నారని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఎన్నుకొని ఆ రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసుకోవడం తథ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, పిసిసి డెలికేట్ దాసరి చింతలయ్య, డిసిసి వైస్ ప్రెసిడెంట్ ఎస్ వై డి ప్రసాద్, జిల్లా సెక్రెటరీ చాబోలి సలాం, జిల్లా జాయింట్ సెక్రెటరీ అభిరామ్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన పై జిల్లా పోలీసులు అవగాహన కార్యక్రమం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఏప్రిల్ 16:**
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రత్యేకంగా రూపొందించిన క్యూఆర్ కోడ్ లపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో పోలీస్ అధికారులు వారి సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదకద్రవ్యాలుసమూలంగా నిర్మూలన చేయడానికి పోలీసుల ఆధ్వర్యంలో ఇప్పటికే ఈగల్ టీం లను ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఇందులో ప్రజలను కూడా భాగస్వామ్యం చేయడం కొరకు రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్ కు సంబంధించి ఒక క్యూ ఆర్ కోడ్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది.ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో మాదకద్రవ్యాలైన డ్రగ్స్ ,గంజాయి మొదలగు వాటిని అక్రమంగా పండిస్తున్న ,విక్రయిస్తున్న మరియు వినియోగిస్తూ దుర్వినియోగానికి పాల్పడుతున్న వాటి సమాచారం ప్రజల నుండి ప్రభుత్వం వారు తెలుసుకుంటాకు క్యూఆర్ కోడ్ లను ఉపయోగించడం జరుగుతుంది. ఈ క్యూఆర్ కోడ్ లను స్టేషన్లలో మరియు ముఖ్యమైన కూడళ్లలో అతికించడం జరుగుతుంది. ప్రజలు ఆ క్యూఆర్ కోడ్ లను స్కాన్ చేసిన తర్వాత ఆయా ప్రాంతాలలో మాదకద్రవ్యాల గురించిన సమాచారం తెలుసుకునుటకు కొన్ని ఆబ్జెక్ట్ లతో కూడిన కొన్ని ప్రశ్నలు రావడం జరుగుతుంది. ప్రజలు తమ అభిప్రాయాలను అందులో తెలియజేయాలని పోలీస్ వారు అవగాహన కల్పించడం జరుగుతుంది.౦



## సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నేతలు.

**ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 16:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశాము. వెలగపూడి సచివాలయం నందు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ని ప్రొద్దుటూరు శాసనసభ్యుడు నంద్యాల వరదరాజులరెడ్డి ,పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప శ్రీనివాసులరెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి తో కలిసి నేను( ఏ వి ఆర్ ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ పరిశీలకుడు) ముఖ్యమంత్రి ని కలిసాము. ప్రొద్దుటూరులో జరగవలసిన ప్రధానరోడ్ల విస్తరణ, గత ప్రభుత్వంలో ఆగిపోయిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి వివరించారు. ప్రొద్దుటూరు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, రోడ్ల విస్తరణ జరపాలని ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి సీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శులు ముక్తియార్ ,ఈవీ సుధాకర్ రెడ్డి,నాయకులు వద్ది బాలుడు తదితరులు ఉన్నారు.



# కళాశాల ప్లేస్మెంట్ విద్యార్థుల అభినందన సభ.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 16:**
నేషనల్ డిగ్రీ కళాశాల కు చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థులు 70 మంది వివిధ మల్టీ నేషనల్ కంపెనీ లలో ఉద్యోగాలు సాధించినట్లు నేషనల్ విద్యా సంస్థల అధినేత డా. యస్. ఇంతియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం నాడు కళాశాల ప్రాంగణం లో ప్లేసెమెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజేతల అభినందన కార్యక్రమం నకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 2024..2025 విద్యా సంవత్సరంలో తమ కళాశాలలో బి. సి. ఏ., బియస్. సి(కంప్యూటర్స్) బి. కామ్ (కంప్యూటర్స్) తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు విప్రో టెక్నాలజీస్.. 16, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ( టిసిఎస్) 27, ఫాక్సకాన్ కంపెనీ 10, అమెజాన్ 3, డాలాయిట్ 2 ఇన్ఫోసిస్ 2, కాల్క్ టెక్నాలజిస్ 5, ట్రూ ప్రాజెక్ట్స్ 10 అలసెట్ బిజినెస్ సొల్యూషన్స్ 4 ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు.1994 లో కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు తమ కళాశాల విద్యార్థులు ప్రతీ సంవత్సరం వందల మంది విద్యార్థులు ప్రముఖ బహుళ జాతి సంస్థలు నిర్వహించే ప్రాంగణ ఎంపికలలో తమ ప్రతిభ కనబరచి ఉద్యోగాలను సాధిస్తూ, కళాశాల కీర్తిని ఇనుమడింప జేసినట్లు తెలిపారు. తమ కళాశాలలో చదివే ప్రతీ విద్యార్థికి డిగ్రీ పట్టా తో పాటు కనీసం ఒక కంపెనీ లో ఉద్యోగాన్ని కల్పించాలనే సంకల్పం తో తాము చేస్తున్న కృషికి ఈ రోజు మా విద్యార్థులు సాదించిన ఈ అద్భుత ఫలితాలు నిదర్శనం గా నిలుస్తాయని అన్నారు. ఇంకో 45మంది విద్యార్థులు వివిధ కంపెనీల ఇంటర్వ్యూ లకు హాజరై, తుది ఫలితాల కొరకు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన ప్రతీ విద్యార్థికి కంపెనీ ద్వారా వచ్చిన నియామక పత్రాలను ఆయన అందజేశారు.ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు సాధిచేలా విద్యార్థులకు కావలసిన నైపుణ్యాలను అందించి, వారిని విజేతలు గా నిలపడంలో నిరంతర కృషి చేసిన డిగ్రీ కళాశాల ప్లేసెమెంట్ అధికారి సాయికుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ లను ఆయన అభినందించారు.

## కందుకూరి వీరేశలింగం జయంతిని స్ఫూర్తిదాయకంగా నిర్వహించిన బాల అకాడమీ విద్యాసంస్థ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 16** తెలుగు జాతికి వెలుగు బాటలు వేసిన కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా బాల అకాడమీ పాఠశాలలో సందేశాత్మక కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కందుకూరి వీరేశలింగం చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఆయనకు అందరూ నీరాజనాలు అర్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ మాధవీలత కరస్పాండెంట్ ఎంజెఎఫ్. లయన్. ఎం.జి.వి. రవీంద్రనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం తెలుగు పండితులు, బహుముఖ ప్రజ్ఞాశాలి, స్త్రీవిద్య వ్యాప్తి కోసం కృషి చేశారు. సమాజంలోని దురాచారాలను అరికట్టి, బాల్యవివాహాలను అడ్డుకొని, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించినటువంటి గొప్ప సంఘసంస్కర్త,'రాజశేఖర్ చరిత్ర'వంటి నవలలు రాసిన సాహితీవేత్త, 'హితకారిణి'సమాజాన్ని స్థాపించి తన ఆస్తి మొత్తం దానం చేసిన దానకర్త అని ఆయన జీవితం అందరికీ ఆదర్శం'అంటూ ఉపన్యాసంలో తెలియజేశారు. అంతేకాకుండా చిన్నారులు కందుకూరి వీరేశలింగం వేషధారణలో వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు.

# ఆదోని లో అవిశ్వాస తీర్మానం- వైసిపి కే మున్సిపాలిటీ

**ఆదోని ఏప్రిల్ 16 ఆంధ్ర ప్రగతి:**
ఆదోని ఉత్కంఠం రేపుతూ ఆదోని ప్రజలు నియోజకవర్గ ప్రజలు. హై టెన్షన్ వాతావరణం నెలకొంది. బిజెపిలోకి వెల్లినటువంటి వైసిపి కౌన్సిలర్. వసీం. తిరిగి వైసిపి లోకి రావడంతో ఊపందుకుంది. 35 మంది కౌన్సిలర్లు మద్దతుతో ఈరోజు ఆదోని మున్సిపాలిటీలో చెరగని ముద్ర వేసుకున్నారు. ఎన్నో ప్రలోభాలకు వైసీపీ కౌన్సిలర్లను. బిజెపి పార్టీ వాళ్లు ప్రలోభాలకు గురిచేసిన. పట్టు విడవని విక్రమార్కుల్లాగా. 35 మంది కౌన్సిలర్లు వైసీపీ నుండి నిలబడి గర్వకారణం. ఎట్టకేలకు ఈరోజు ఆదోని మున్సిపాలిటీలో అవిశ్వాస తీర్మానం వైసిపి కే దక్కింది. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులను ఉత్సాహం నింపడానికి ధైర్యం ఇవ్వడానికి. వైసీపీ



కర్నూలు ఇంచార్జ్ ఎస్వీ మోహన్ రెడ్డి. ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్. పట్టణ గౌరవ అధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి. మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు వైసీపీలో సంబరాలు అంబరాన్ని



అంటాయి . ఎంతో పగడ్బందీగా పోలీస్ బందోబస్తు. ఎటువంటి అవాంఛనీయాలు సంఘటనలు జరగకుండా. డీఎస్పీ దగ్గరుండి పర్యవేక్షణ చేశారు. అతి త్వరలో ఆదోని మున్సిపాలిటీ చైర్మన్గా. త్వరలోనే అధికార ప్రకటన చేస్తామని తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 17 ఏప్రిల్ 2025

## తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప వ్యక్తి కందుకూరి.



**ఆంధ్ర ప్రగతి ఆల్లగడ్డ ఏప్రిల్ 16:** తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి నవయుగ వైతాళికుడు సంఘసంస్కర్త కీర్తిశేషులు కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లో కె పి జి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థి బృందంతో కలిసి కందుకూరి వీరేశలింగం పంతులు చిత్రపటమునకు పూలమాల అర్పించి వందనం వందనం కందుకూరి వీరేశలింగం కు వందనం అంటూ నినాదాలతో ఘనమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు తెలుగు జాతి కోసం నాడు సమాజంలోని సాంఘిక దురాచార్లను ప్రతిఘటించిన గొప్ప సంఘసంస్కర్త సాహితీ రంగంలో మహోన్నత స్థాయికి కృషి చేశాడు వితంతువుల పునర్వివాహానికి ఉద్యమాలు చేపట్టి ఆచరణలో చేసి మార్గదర్శియాడు మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసి బాలికల కోసం పాఠశాలలను స్థాపించారు నాడు సమాజంలో మహిళా సాధికారతకు స్ఫూర్తిదాతగా నిలిచాడు తెలుగు జాతికి నవయుగ వైతాళికుడిగా నవీన సమాజానికి బాటలు వేసిన గొప్ప సంస్కర్త వీరి జీవిత చరిత్ర ఆదర్శాలు భావితరాలకు స్ఫూర్తిదాయకం.

## జిల్లా వ్యాప్తంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న

# ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

**-అడ్మిషన్లు ప్రారంభమంటూ నగరంలో ఏర్పాటు చేసిన ప్రచార ఫ్లెక్సీలను తొలగించాలి.**
**-పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ డిమాండ్**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 16:** నంద్యాల జిల్లా వ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ డిమాండ్ చేశారు. బుధవారం నాడు సాయిబాబా నగర్ లో ఉన్న పి డి ఎస్ యు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త ఉన్న కార్పొరేట్ విద్యా సంస్థలైన నారాయణ భాష్యం శ్రీ చైతన్య వంటి మరియు కొన్ని ప్రైవేటు విద్యా సంస్థలు 2025 -26 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించారని అన్నారు. కార్పొరేట్ సంస్థల వారు బహిరంగంగా కరపత్రాలు, ఫ్లెక్సీలు వేసి అడ్మిషన్ల కొరకు ఎలక్షన్ ప్రచారం రీతిలో కార్పొరేట్ విద్యా సంస్థలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ది ఢిల్లీ పబ్లిక్ స్కూల్,




దిక్రీడో ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ ,ఇంటర్నేషనల్ స్కూల్, అని ప్రచారం నిర్వహిస్తూ ఐఐటి ట్రిబుల్ ఐటీ ఫౌండేషన్ లాంటి కోర్సులు ఎల్కేజీ నుండే ప్రారంభిస్తున్నామని తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. ఆర్థికమే ధ్యేయంగా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు రాష్ట్ర వ్యాప్తంగా సరైనటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహించి,చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థ యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్ల పేర్లతో పిఆర్ఓ లను ,ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ఇంకా ప్రారంభం కాకముందే ముందస్తు అక్రమ అడ్మిషన్ ఫీజులతో పాటు,స్పెషల్ ఫీజు,పుస్తకాల ఫీజులని విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న పాఠశాలలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో పాఠశాలలో ఉధృతమైన ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు షైక్.షాహీద్, జిల్లా నాయకులు మధు కిరణ్,బాలాజీ,వినోద్,కిరణ్,నాయక్,రవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కందుకూరి వీరేశలింగం సేవలు చిరస్మరణీయం.

**-సామాజిక కార్యకర్త**
**డోన్ పి. మహమ్మద్ రఫి.**

**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 16:**
సంఘ సంస్కరణలకు ఆద్యుడు శ్రీ కందుకూరి వీరేశలింగం గారి జయంతి సందర్భంగా డోన్ పట్టణంలోని శ్రీ శిరిడి సాయి విద్యానికేతన్ స్కూల్ నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో స్కూల్ హెచ్ ఎం కె. సురేష్ అధ్యక్షతన సంఘ సంస్కరణలకు ఆద్యుడు శ్రీ కందుకూరి వీరేశలింగం జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయసుధ, యస్.మాసుంబి, మనీష ,హరిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ శిరిడి సాయి విద్యానికేతన్ స్కూల్ హెచ్ ఎం కె. సురేష్, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని




సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.కందుకూరి వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16 జన్మించారు. గొప్ప సంఘ సంస్కర్త, తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి. సాహితీ వ్యాసంగంలోను కృషి చేసిన కందుకూరి బహుముఖ ప్రజ్ఞాశాలి. తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు. వీరేశలింగం స్త్రీవిద్యకై ఉద్యమించి ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కొరకు పాఠశాలలను ప్రారంభించాడు. మగపిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు కూడా. అంటరాని కులాలకు చెందిన పిల్లలను కూడా చేర్చుకుని మిగతా పిల్లలతో కలిపి కూర్చోబెట్టేవాడు. వారికి ఉచితంగా చదువు చెప్పడంతో బాటు, పుస్తకాలు, పలకా బలపాలు కొనిచ్చేవాడు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనేవారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని ప్రచారం చేయటమే కాకుండా ఎన్ని కష్టాలెదురైన ఆచరణలో పెట్టాడు.మూఢ విశ్వాసాలు, సనాతనాచారాలపై ఆయన జరిపిన పోరాటము చిరస్మరణీయమైనది. వీరేశలింగం మే 27 -1919 స్వర్గస్తులైనారు. ఇలాంటి మహానుభావులను స్మరించుకుంటు వారి అడుగుజాడల్లో నడవాలని తెలిపారు.

## ఆలూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జి.లోకనాథ్ అకాల మృతి పై మాజీమంత్రి మారెప్ప సంతాప సందేశం.





జి .లోకనాథ్

**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఏప్రిల్ 16:**
కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున 1989 వ సంవత్సరంలో దివంగత నేత గౌరవ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఆశీస్సులతో గుడ్లన్నగారి లోకనాథ్ గారు ఆలూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలవడం జరిగింది. 1989 వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో 1,15920 మంది ఓటర్స్ ఉండగా జి .లోకనాథ్ కి 36,945 ఓట్లు అంటే 55.2% ఓట్లతో గెలుపొందారు. ఆయన సమీప ప్రత్యర్థి తెలుగుదేశం పార్టీ నాయకుడు రంగయ్యకు 28395 ఓట్లు రాగా అంటే 43.43% ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. అదేవిధంగా జయరాముడు స్వతంత్ర అభ్యర్థిగా ఆయనకు 914 ఓట్లు రాగా ఎం.పక్కీరప్ప కు స్వతంత్ర అభ్యర్థిగా 499 ఓట్లు రావడం జరిగింది. అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థి సి.కృష్ణయ్య కు 176 ఓట్లు రావడం జరిగింది. మొత్తం ఓట్లు 66,929 ఓట్లు పోలైనవి. ఆ సంవత్సరం ఎన్నికల్లో జి. లోకనాథ్ కాంగ్రెస్ పార్టీ నుండి మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. మరియు తిరుమల తిరుపతి దేవస్థానం మెంబర్గా కూడా ఆయన సేవలందించారు. కాంగ్రెస్ పార్టీకి అత్యుత్తమమైన సేవలు అందించడం జరిగింది.ఆయన అనారోగ్యంతో హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నిన్నటి రాత్రి గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. ఆలూరు మండలంలోని ఆయన స్వగ్రామం మొలగవల్లి గ్రామం. ఆయనకు నలుగురు కుమారులు ఒక కుమార్తె ఉన్నది. ఆయన మరణం నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు.సంవత్సరాలపాటు సేవలందించిన లోకనాథ్ ఎమ్మెల్యేగా సమర్థవంతంగా పదవిని నిర్వహించడం జరిగింది. మరి వారి బంధువులకు సన్నిహితులకు మరియు ప్రియమైన వారందరికీ నా హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేసుకుంటున్నాను ఆయన మరణం పూడ్చ లేని నష్టాన్ని భరించలేని శక్తిని దేవుడు వారికి ప్రసాదించాలని మరియు మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని నా హృదయపూర్వక ప్రార్థిస్తున్నాను.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ

# మైనార్టీ ప్రజాసంఘాల ఆద్వర్యంలో ధర్నా..!









**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఏప్రిల్ 16:**
నంద్యాల పట్టణం గాంధీ చౌక్ నందు బుధవారం వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.....మైనార్టీ మరియు ప్రజాసంఘాల ఆద్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. మైనార్టీ, ప్రజాసంఘాల నాయకులతో ఫక్స్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా బీజేపీ మరియు కూటమి ప్రభుత్వాల తీరును నిరసిస్తూ పెద్ద పెట్టున నినాదాలు, నిరసన గళాన్ని వినిపించారు. ధర్నా కార్యక్రమానికి వైఎస్సార్సీపీ నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ ఛైర్పర్సన్ మాబున్నీసా, వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్బాష, ముస్లిం జేఏసీ, క్రిస్టియన్ జేఏసీ, ఎసీపీఐ, ఎంఐఎం, సీపీఐ, సీపీఎం, వివిధ ప్రజాసంఘాల నాయకులు హాజరై తమ నిరసన గళాన్ని వినిపించారు.ధర్నాను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మరియు ముస్లిం మైనార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ... భారత దేశం విభిన్న మతాలు, కులాలు, భాషలు కలిగి అందరు ఒకే కుటుంబంగా ఉన్న పరిస్థితుల్లో బీజేపీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల హక్కులను కాలరాసేందుకు వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టి తీవ్రంగా అన్యాయం చేసిందన్నారు. ముస్లిం మైనార్టీలను కేవలం ఓటుబ్యాంక్ రాజీకీయం కోసం, అధికారం కోసం వాడుకుంటున్నారని విమర్శించారు. వక్ఫ్బోర్డులో ముస్లిమేతరులకు అవకాశం కల్పించడాన్ని తప్పుపట్టారు. దేశంలో అందరం కలిసి సోదరుల్లా ఉంటే బీజేపీ ప్రభుత్వం మతాల మధ్యం చిచ్చుపెట్టేందు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యదేశంలో స్వేచ్ఛకు భంగంల కలిగించడం, అన్యాయాన్ని ప్రశ్నిస్తే జైల్లో పెట్టడం, నిరసనలు, ధర్నాలు చేపట్టాలంటే అనుమతులు లేకుండా అడ్డుకోవడం ఎన్నడూ లేదని అన్నారు. ఇది కేవలం కూటమి ప్రభుత్వ వైఖరికి నిదర్శనం అని తెలిపారు. నంద్యాల ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ మరియు న్యాయశాఖ మంత్రి ఇలాకాలలో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మైనార్టీలకు అండగా నిలవాల్సిన పరిస్థితి ఉందని అందుకు వ్యతిరేకంగా మైనార్టీలకు న్యాయశాఖ మంత్రి న్యాయం చేయకుండా ఏవైపు ఉన్నాడో గ్రహించాలన్నారు. నాడు ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలు ఎక్కడికి పోయాయాని, పదవులుమాత్రమే కావాలా అని సూటిగా మంత్రిని ప్రశ్నించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వైసీపీ మద్దతుల ఇస్తే అపద్దపు ప్రచారాలు చేయడం తగదన్నారు. టీడీపీ గోబెల్ ప్రచారం చేస్తున్నారన్నారు. ముస్లిం మైనార్టీల కష్టం మాకష్టం అని అందరం సమైక్యంగా ఉద్యమించి వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిద్దామని పిలుపునిచ్చారు. ఎన్నిశక్తులు వచ్చినా అడ్డుకున్నా మైనార్టీల పక్షాన నిలబడతామని పేర్కొన్నారు. మైనార్టీలకు నష్టం జరుగుతుంటే ముస్లిం పెద్దలు నోరు మెదపకపోవడం, ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కుట్రలు చేయడం తగదన్నారు. వైఎస్సార్సీపీ ముస్లిం మైనార్టీలకు అండగా నిలబడి పోరాడుతుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎసీపీఐ నాయకులు, సీపీఐ, సీపీఎం, ముస్లిం జేసీ, ఎంఐఎం, ముస్లిం ప్రజాసంఘాల నాయకులు, నంద్యాల ముస్లిం మైనార్టీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, వైఎస్సార్సీపీ మైనార్టీ నాయకులు, క్రిస్టియన్ జేఏసీ నాయకులు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సుడిగాలి పర్యటన

**-తర్తూరు శ్రీ లక్ష్మి రంగనాథస్వామికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విశేష పూజలు.**

**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు ఏప్రిల్ 16:**
నంద్యాల పార్ల మెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం నంద్యాల పార్లమెంట్ పరిధిలో సుడిగాలి పర్యటన చేశారు. బుధవారం ఉదయం 10.15 గంటలకు కర్నూలు నగరం సమీపంలోని వెంకాయపల్లె వద్ద ఉన్న బి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో బసవేశ్వర గౌడ్ ఆహ్వానం మేరకు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశీర్వదించారు .అదేవిధంగా 11.15 గంటలకు నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో కుందన్ సిల్వర్ జ్యువెలరీ షాప్ ను ఎంపీ బైరెడ్డి శబరి ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, ఏపీ మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్, సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి, టీడీపీ నాయకులు ఎన్ ఎం డి ఫయాజ్, నరహరి విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం తిప్పాయిపల్లె గ్రామంలోని వీర ప్రతాప్ రెడ్డి, గ్రామస్తుల పిలుపు మేరకు గ్రామ జాతరలో పాల్గొని గ్రామ దేవతను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దర్శనం చేసుకున్నారు. తిప్పాయిపల్లెలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఘనంగా స్వాగతం పలికారు. సాయంత్రం 4.30 గంటలకు నందికొట్కూరు నియోజకవర్గం జూపాడుబంగ్లా మండలం తర్తూరు తిరునాళ్లకు నందికొట్కూరులోని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఇంటి నుంచి భారీ వాహనాల కన్వాయితో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వెళ్ళగానే గ్రామ సర్పంచ్ పి ఎం నాగిరెడ్డి, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున ఎంపీకి ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయం వద్ద అర్చకులు ఎంపీ శబరికి పూర్ణకుంభ స్వాగతం పలికి అర్చన, అభిషేకం తదితర విశేష పూజలు తర్తూరు శ్రీలక్ష్మి రంగనాథస్వామికి చేశారు. శ్రీలక్ష్మి రంగనాథస్వామి వార్లను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దర్శించుకున్న అనంతరం తర్తూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తర్తూరు గ్రామ సర్పంచ్ పి ఎం నాగిరెడ్డి, జూపాడుబంగ్లా ఎం పి పి సువర్ణమ్మ, టీడీపీ సీనియర్ నాయకులు మాజీ జడ్ పి టీ సి తరిగోపుల నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ ( టెలికామ్ ప్రభుత్వ సంస్థ ) సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, నెహ్రూనగర్ కె. శ్రీనివాస నాయుడు, పోతులపాడు శివా నందరెడ్డి, చంద్రుడు తదితరులు పాల్గొని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి అపూర్వ స్వాగతం పలికారు.



తర్తూరు గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

# సొరంగంలో కొనసాగుతున్న సహాయకచర్యలు 55 రోజులు దాటినా జాడలేని మృతుల ఆనవాళ్లు

## రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక కమిటీ ఏర్పాటు

హైదరాబాద్ ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి: ఎస్-ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న వారి కోసం 55 రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. చివరి 50 మీటర్ల ప్రాంతం వరకు 800 టన్నుల ఇనుము, 1200 క్యూబిక్ మెట్రిక్ టన్నులకు పైగా వ్యర్థాలను తొలగించారు. మిగిలిన ప్రాంతం చాలా ప్రమాదకరంగా ఉందని, మిగిలిన వ్యర్థాలను తొలగిస్తే ప్రతికూల పరిణామాలు ఎదుర్కోవాల్సి రావొచ్చని జీఎస్ఐ హెచ్చరించింది. సహాయక చర్యలు కొనసాగిస్తే సహాయక చర్యల్లో పాల్గొనే వారికి ప్రమాదం ఎదురుకావచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. వీటన్నింటి నేపథ్యంలో అవసరమైన అనుమతులు తీసుకొని సహాయక చర్యలు చేపట్టాలని కమిటీకి ప్రభుత్వం సూచించింది. ఈ క్రమంలో ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యల పూర్తి కోసం రాష్ట్ర



ప్రభుత్వం సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో తీసుకున్న నిర్ణయం మేరకు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు కమిటీ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ కమాండెంట్, ఎన్జీఆర్ఐ డైరెక్టర్, జీఎస్ఐ డిప్యూటీ-డైరెక్టర్ జనరల్, ఎన్సీఎస్ డైరెక్టర్, బీఆర్వో కల్నల్ పరీక్షిత్ మెహ్రా, తెలంగాణ పీసీసీఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ అదనపు డీజీ, సీడీవో సీఈ, నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ, ఎస్ఎల్‌బీసీ చీఫ్ ఇంజినీర్, నిపుణులు సాంకేతిక కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలోని చివరి 30 నుంచి 50 మీటర్ల క్రిటికల్ జోన్‌లో ఉన్న రాతి పొరల స్థితి కారణంగా ఆ ప్రాంతంలో ఎలాంటి సహాయక చర్యలు చేపట్టవద్దని జీఎస్ఐ సూచించింది. ఈ నేపథ్యంలో ఆ క్రిటికల్ జోన్‌లో అనుసరించాల్సిన కార్యాచరణ, వ్యూహాల రూపకల్పనకు ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది. నిర్దిష్ట గడువులోగా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీసి కుటు-బసభ్యులకు అప్పగించేలా కమిటీ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. సహాయక చర్యల్లో అపాయం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపైనా కమిటీ- సూచనలు చేయాల్సి ఉంటుంది.

# మన మిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ నెంబరు 9552300009.

**-ప్రతి పౌరుడు చరవాణిలో మన మిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ నెంబరు సేవ్ చేసుకోండి.**

**-ఇంటింటికి వెళ్లి వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన.**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్, 16:**
మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం అధికారిక వాట్సాప్ నంబర్ 95523 00009 ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. పౌరసేవలు అందివ్వడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వీలుగా వాట్సప్ గవర్నెన్స్ ను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 254కి పైగా సేవలు అందిస్తుందన్నారు. జూన్ నెలకు 500కు పైగా సేవలందించాలనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తదుపరి దశలో వెయ్యికి పైగా



సేవలందించాలన్నది ప్రభుత్వం లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా వాట్సాప్ గవర్నెన్స్ ను ఐటీ, రియల్ టైం గవర్నెన్స్ శాఖ అందుబాటులోకి తెచ్చిందని కలెక్టర్ తెలిపారు. పౌరులందరూ తమ మొబైల్ ఫోన్లో మనమిత్ర పేరిట 95523 00009 అనే నంబర్ను సేవ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. చదువురాని వారు కూడా కేవలం వాయిస్ మెసేజ్ ద్వారా కూడా పనిచేసేలా చాట్ బాట్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకునేలా సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. పరీక్షల హాల్ టికెట్లు కూడా విద్యార్థులు వాట్సాప్ ద్వారా పొందవచ్చున్నారు. ప్రస్తుతం తెలుగు, ఆంగ్ల భాషల్లో సేవలందిస్తున్నామన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకొచ్చేందుకు ఇంటింటికి కరపత్రాలను కూడ పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పౌరులు ఇంటి నుంచి బయటకు రావాల్సిన అవసరం లేకుండా ఒకే వాట్సప్ మెసేజ్ తో పౌర సేవలను అందుబాటులోకి తీసుకొని రావడమే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు.
ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఆదాయ, నో ఎర్నింగ్,, ఇలా వివిధ శాఖలకు సంబంధించిన అనేక సర్టిఫికెట్లు వాట్సప్ ద్వారా పొందవచ్చని తెలిపారు. అలాగే విద్యుత్తు బిల్లులు. ఆస్తి పన్నుల వంటివి ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించవచ్చున్నారు. ట్రేడ్ లైసెన్సులు, రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డులు, వివిధ సర్టిఫికెట్లు పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ టికెట్ బుకింగ్, క్యాన్సిలేషన్, జర్నీ రిమైండర్, ట్రాకింగ్ సర్వీసు, రిఫండ్, ఫీడ్బ్యాక్ తదితర సేవలు వాట్సప్ ద్వారా పొందవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# హోంగార్డుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి ....

## సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ ఎం. మహేష్ కుమార్.

**కర్నూలు** ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:
హోంగార్డుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు చేపట్టామని సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ శ్రీ ఎం. మహేష్ కుమార్ తెలిపారు. ఈ సంధర్భంగా బుధవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని హోంగార్డు ఆఫీసులో 8 జిల్లాల హోంగార్డు ఇంచార్జ్ పోలీసు అధికారులతో కమాండెంట్ ఎం. మహేష్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మాట్లాడుతూ...
హోంగార్డుల సంక్షేమం పై తీసుకోవలసిన చర్యల గురించి ఆరా తీసి, అడిగి తెలుసుకున్నారు. అందరి ఒకే విధమైన నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మృతి చెందిన కుటుంబాల పిల్లలకు కారుణ్యనియమాకాల ఉద్యోగాలు , ఎక్స్ గ్రేషియా గురించి త్వరితగతిన చర్యలు



తీసుకోవాలన్నారు.అలాగే ముఖ్యంగా హోం గార్డ్స్ ఇంచార్జ్ లు మరియు ఆర్ ఐలు, హోం గార్డ్స్ అందరూ వారి యొక్క విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. హోంగార్డులు క్రమశిక్షణతో ఉండే విధంగా మరియు దుర అలవాట్లకు లోను కాకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని , సత్ప్రవర్తన తో పోలీస్ శాఖ కి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పెండింగ్



లేకుండా అన్ని పనులు సక్రమంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎఆర్ కృష్ణ మోహన్, అడిషనల్ ఎస్పీ ఇంటెలిజెన్స్ ఆర్. రాఘవేంద్ర , హోంగార్డ్స్ డిఎస్పీలు **K. V. V. S. V.**ప్రసాద్, KJM చిరంజీవి, భాస్కరరావు, ఆర్ ఐ జావేద్, హోం గార్డ్స్ ఆర్ ఐలు సోమశేఖర్ నాయక్, పోతలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాను అక్షరాస్యతలో అగ్రగామీగా నిలపాలి

## డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ

**కర్నూలు,** ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:
జిల్లాలోనీ నిరక్షరాస్యులు అందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్ది కర్నూలు జిల్లా ను అక్షరాస్యతలో అగ్రగామిగా నిలపాలని డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ తెలిపారు జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమం అమలుపై డిఆర్ఓ జిల్లా స్థాయి కన్వర్జెన్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు గత ఏడాది ఉల్లాస్ కార్యక్రమం మొదటి స్పెల్ లో 28 వేల 872 మందికి గాను 27 వేల 200 మంది ఎఫ్ఎల్ఎన్ఏ ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి అసెస్మెంట్ టెస్ట్ కి హాజరయ్యారని అందులో 25 వేల 257 మంది సక్సెస్ అయ్యారన్నారు అదే విధంగా ఈ ఏడాది 30, 005 మందికి అక్షరాస్యతను నేర్పించాలని లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. అర్బన్ లో 50 శాతం రూరల్ లో 50 శాతం మందిని గుర్తించాలని వారిని గుర్తించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ డిఆర్డిఏ, మెప్మా అధికారులను ఆదేశించారు ఉల్లాస్ కార్యక్రమం కింద ఏప్రిల్ 16 నుండి ఏప్రిల్ 24 వరకు 9 రోజులపాటు సర్వే మొదలుపెట్టి నిరక్షరాస్యులను గుర్తించాలన్నారు



అనంతరం వారిని గుర్తించిన తర్వాత మే 05 వ తేది నుండి సెప్టెంబర్ 18 వరకు టీచర్లతో క్లాస్ లు నిర్వహించి సెప్టెంబర్ 21 వ తేదీన ఎఫ్ఎల్ఎన్ఏ ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు ఇందుకోసం అంగన్ వాడి కేంద్రాలు, కమ్యూనిటీ సెంటర్లను సాయంత్రం రెండు గంటల పాటు అక్షరాస్యత కేంద్రాల కోసం వినియోగించాలన్నారు వయోజన విద్య శాఖ డిడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం కింద స్వయం సహాయక బృందం ఎస్.హెచ్.జి సభ్యులు, వంటవారు, సహాయకులు, ప్రభుత్వ రాత్రి వాచ్మెన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగన్వాడీ సహాయకులు ఆయాలు మరియు ఎన్ఆర్ఈజిఎస్ కార్మికులలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత మరియు డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై దృష్టి సారించి ఈ



కార్యక్రమం, విజయవంతంగా అమలు.చేయబడుతోందన్నరు. 2025-26లో జిల్లాలో మొత్తం 30,005 మందికి అక్షరాస్యతను నేర్పించాలని లక్ష్యంను నిర్దేశించడం జరిగిందన్నారు అందుకు అనుగుణంగా లక్ష్యాన్ని చేరుకునేందుకు తగిన సహాయ సహకారాలను అన్ని శాఖల వారు అందించాలన్నారు ఉల్లాస్ కార్యక్రమం మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమం ఐదు నెలల పాటు రోజుకు 2 గంటల పాటు అమలు అయ్యేలా రూపొందించబడిందన్నారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని సజావుగా, విజయవంతంగా అమలు చేయాలని ఆయా శాఖల అధికారులను కోరారు,సమావేశంలో సమాచార శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, డీఆర్డీఏ ఏపిడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో సచివాలయ నిర్మాణం

## టెండర్లను ఖరారు చేసిన సిఆర్‌డిఎ

అమరావతి, ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:
రాజధాని అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది. సచివాలయానికి 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది సీఆర్డీఏ. హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ.1,126 కోట్లకు టెండర్లను ఆహ్వానించింది. అలాగే సచివాలయం 1, 2 టవర్ల కోసం రూ.1,897 కోట్లకు, సచివాలయం 3, 4 టవర్ల కోసం రూ.1,664 కోట్లతో టెండర్లను జారీ చేసింది. మొత్తం 5 టవర్లను రూ.4,668 కోట్ల వ్యయంతో చేపట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. మే 1న సచివాలయ, హెచ్‌వోడీ టవర్లకు -టెక్నికల్ బిడ్లను సీఆర్డీఏ తెరువనుంది. సచివాలయంలో ఉండే హెచ్‌వోడీలకు సంబంధించి 45 అంతస్థులతో ఒక టవర్ నిర్మాణం, మిగతా టవర్లు 40 అంతస్థులతో నిర్మాణం జరుగనుంది. ఈ సచివాలయం టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్ట్రక్చర్‌తో నిర్మించాలని సీఆర్డీఏ టెండర్ల షెడ్యూల్‌లో పేర్కొంది.రాజధాని నిర్మాణంలో సచివాలయ టవర్ల నిర్మాణమే అత్యంత కీలకమని చెప్పుకోవచ్చు. ఈ సచివాలయ టవర్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రెండున్నర సంవత్సరాల గడువు విధించారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో వీటి నిర్మాణాలు పూర్తి చేయాలని అందులో పేర్కొన్నారు. ఇప్పటికే ప్రపంచ బ్యాంకుతో పాటు-, ఏడీబీ, హడ్కో, జర్మనీకి సంబంధించిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ రాజధాని అమరావతిలో పలు నిర్మాణాల కోసం రూ.31వేల కోట్లు- రుణాలుగా సమకూర్చాయి. ప్రపంచ బ్యాంకుకు సంబంధించి ఇప్పటికే రూ.480 కోట్లు- మొదటి విడత రుణం కూడా మంజూరు అయ్యింది. ఈ మొదటి విడత రుణంతోనే సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను పిలిచింది.

# పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్‌పై అనుచిత వ్యాఖ్యలు... నిందితుడి అరెస్టు

## కర్నూలు జిల్లాకు చెందిన రఘు అరెస్టు : గుంటూరు ఎస్పీ

అమరావతి, ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి:
ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌పై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు గుంటూరు ఎస్పీ సతీశ్ కుమార్ వివరాలు వెల్లడించారు. కర్నూలు జిల్లాకు చెందిన రఘు అలియాస్ పుష్పరాజ్‌ను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.హీరోల అభిమానుల సోషల్ మీడియా పోరులో భాగంగానే రఘు అనుచిత వ్యాఖ్యలతో పోస్టు చేశాడని ఎస్పీ పేర్కొన్నారు. ప్రత్తిపాడుకు చెందిన సాంబశివరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు. నిందితుడు ఐదు మొబైల్స్‌ను వినియోగించాడని, 14 మెయిల్ ఐడీలను ఉపయోగించి 'ఎక్స్'లో ఖాతాలు తెరిచాడని వెల్లడించారు.రఘు చేసిన పోస్టులను పరిశీలించామని, వాటిలో ఎక్కువగా మహిళలను కించపరిచే విధంగా ఉన్నాయని ఎస్పీ తెలిపారు. మహిళల గౌరవానికి భంగం కలిగించడం, రెండు వర్గాలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టినందుకు గాను పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

# సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరిస్తాం

## సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి దుర్గేశ్

### నాటక రంగంలో 113 మందికి 'కందుకూరి' పురస్కారాలు




విజయవాడ ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి: రాష్ట్రంలో కళలు, సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరిస్తామని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. కందుకూరి 177వ జయంతి సందర్భంగా ఏపీ రాష్ట్ర చలనచిత్ర, టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం 'తెలుగు నాటకరంగ దినోత్సవం-2025' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గేశ్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో నాటకానికి ఓ ప్రత్యేకమైన స్థానాన్ని కల్పించి, నాటకానికి సామాజిక ప్రయోజనం ఉండాలని విశ్వసించిన రచయిత వీరేశలింగం పంతులు అని కొనియాడారు. తెలుగులో మొట్టమొదటి నాటకం రాసిన కందుకూరిని నాటకరంగ ఆద్యుడుగా అభివర్ణించారు. నాటక రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 113 మందికి మంత్రి అవార్డులు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. రాష్ట్రస్థాయిలో ముగ్గురికి కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారాలు, జిల్లాస్థాయిలో 110 మందికి కందుకూరి విశిష్ట పురస్కారాలను అందజేశారు.

# 15మందితో గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీ చైర్‌పర్సన్‌గా జయసుధ నియామకం

హైదరాబాద్ ఏప్రిల్ 16, ఆంధ్ర ప్రగతి: తెలుగు సినిమా రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నిర్ణయం కూడా తీసుకుంది. ఈ క్రమంలో 15 మంది సభ్యులతో జ్యూరీ ఏర్పాటైంది. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ఈ నెల 21 నుంచి జ్యూరీ పరిశీలించనుంది. జయసుధ, ఎఫ్‌డీసీ ఎండీ హరీశ్‌లతో సమావేశమైన ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజు నామినేషన్లను నిష్పక్షపాతంగా పరిశీలించాలని సూచించారు. ఎంపిక పక్రియను సజావుగా పూర్తి చేయాలని కోరారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం చలన చిత్ర అవార్డులను ఇస్తున్నట్టు గుర్తుచేసిన దిల్ రాజు.. ఉమ్మడి రాష్ట్రంలో కూడా చలన చిత్ర అవార్డులకు ఇంతటి స్పందన రాలేదన్నారు. గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల కోసం అన్ని విభాగాల్లో 1248 నామినేషన్లురాగా వ్యక్తిగత కేటగిరీలో 1172, ఫీచర్ ఫిల్మ్, చిల్డ్రన్ ఫిల్మ్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర కేటగిరిల్లో 76 దరఖాస్తులు అందినట్టు వెల్లడించారు.

# ఢిల్లీ 'సూపర్' విజయం

## రాణించిన రాహుల్, అభిషేక్, అక్షర్ -రాజస్థాన్‌పై ఉత్కంఠ విజయం





న్యూఢిల్లీ: ఆద్యంతం హోరాహోరీగా సాగిన పోరు.. ఈ సీజన్‌లో జరిగిన తొలి సూపర్ ఓవర్‌లో పైచేయి సాధించిన ఢిల్లీ క్యాపిటల్స్ మళ్లీ గెలుపు బాటపట్టింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించిన ఢిల్లీ మళ్లీ టాప్‌కు చేరుకొంది. 188 పరుగుల వద్ద ఇరు జట్ల స్కోర్లు సమం కావడంతో.. మ్యాచ్ ఫలితం సూపర్ ఓవర్‌కు దారితీసింది. సూపర్ ఓవర్‌లో మొదట రాజస్థాన్ 11/2 స్కోరు చేయగా.. ఢిల్లీ 4 బంతుల్లోనే 13 పరుగులు చేసి గెలిచింది. స్టబ్స్ సిక్సర్‌తో మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. అంతకుముందు తొలుత ఢిల్లీ 20 ఓవర్లలో 5 వికెట్లకు 188 పరుగులు చేసింది. అభిషేక్ పోరెల్ (49), కేఎల్ రాహుల్ (38), అక్షర్ పటేల్ (14 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34), స్టబ్స్ (34 నాటౌట్) రాణించారు. ఆర్చర్ 2 వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో రాజస్థాన్ ఓవర్లన్నీ ఆడి 188/4తో స్కోరు సమం చేసింది. నితీశ్ రాణా (51), యశస్వి జైస్వాల్ (51) అర్ధ శతకాలు వృథా అయ్యాయి. మ్యాచ్‌లో చివరి ఓవర్‌తో పాటు సూపర్ ఓవర్‌లో కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన స్టార్క్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

**అదరగొట్టిన ఓపెనర్లు:** ఛేదనలో ఓపెనర్లు జైస్వాల్, శాంసన్ (31) రాజస్థాన్‌కు అదిరే ఆరంభాన్నిచ్చారు. పవర్‌ప్లేలో ఇద్దరూ పోటీపడి మరీ షాట్లు ఆడుతూ.. 34 బంతుల్లో 61 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అయితే, గాయపడిన శాంసన్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. దీంతో ఆరు ఓవర్లకు రాజస్థాన్ 63/0తో నిలిచింది. మధ్య ఓవర్లలో ఢిల్లీ స్పిన్నర్లు పొదుపుగా బౌలింగ్ చేస్తూ పరుగులను కట్టడి చేశారు. ఈ క్రమంలో రియాన్ పరాగ్ (8)ను అక్షర్ బౌల్డ్ చేసి తొలి బ్రేక్ ఇచ్చాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన రాణాతో కలసి జైస్వాల్ స్కోరు బోర్డును నడిపించాడు. 12వ ఓవర్‌లో సింగిల్‌తో జైస్వాల్ ఫిఫ్టీ పూర్తి చేసుకోగా.. జట్టు స్కోరు సెంచరీ మార్క్ దాటింది. అయితే, కుల్దీప్ బౌలింగ్‌లో భారీ షాట్‌కు యత్నించిన జైస్వాల్ క్యాచవుట్ అయ్యాడు. దీంతో రెండో వికెట్‌కు 36 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. సాధించాల్సిన రన్‌రేట్ పెరుగుతుండడంతో రాణా ఎదురుదాడికి దిగాడు. అక్షర్ బౌలింగ్‌లో 6,4,4తో 16 పరుగులు రాబట్టిన రాణా.. కుల్దీప్ వేసిన 16వ ఓవర్‌లో 6,4 బాదాడు. దీంతో లక్ష్యం చివరి 5 ఓవర్లలో 45 రన్స్‌కు దిగివచ్చింది. అయితే, హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొన్న రాణాను స్టార్క్ ఎల్బీగా వెనక్కుపంపడంతో ఢిల్లీ మ్యాచ్‌లోకొచ్చింది. కానీ, జురెల్ (26), హెట్‌మయర్ (15 నాటౌట్) జాగ్రత్తగా ఆడుతూ గెలుపు బాటలో నిలిపారు. కాగా, చివరి ఓవర్‌లో 9 పరుగులు కావాల్సి ఉండగా.. స్టార్క్ 8 పరుగులే ఇవ్వడంతో స్కోరు సమమైంది. చివరి బంతికి రెండు పరుగులు అవసరం కాగా.. సింగిల్ తీసిన జురెల్ రనౌటయ్యాడు.

**అక్షర్ దూకుడు:** రాజస్థాన్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో.. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ ఇన్నింగ్స్ తడబడుతూనే సాగింది. మందకొడి పిచ్‌పై 14 ఓవర్లకు ఢిల్లీ 106/4 స్కోరు మాత్రమే చేసింది. ఈ క్రమంలో 150 కూడా చేరుకోవడం కష్టమేననిపించింది. కానీ, చివరి ఓవర్లలో స్టబ్స్‌తో కలసి కెప్టెన్ అక్షర్ పటేల్ 19 బంతుల్లోనే 41 రన్స్ జోడించడంతో స్కోరు బోర్డు రాకెట్ స్పీడ్‌తో దూసుకెళ్లింది. ఆ తర్వాత అశుతోష్ శర్మ (15 నాటౌట్) జతగా స్టబ్స్ వేగంగా 42 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో ఢిల్లీ ఊహించని రీతిలో 180 పరుగుల మార్క్ దాటింది. వీరిద్దరి దెబ్బకు రాజస్థాన్ చివరి 5 ఓవర్లలో 77 రన్స్ సమర్పించుకొంది. అంతకుముందు పోరెల్, రాహుల్ మూడో వికెట్‌కు 63 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొన్నారు. అయితే, రాహుల్‌ను ఆర్చర్.. పోరెల్‌ను హసరంగ బోల్తా కొట్టించారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన అక్షర్ ఎడాపెడా షాట్లతో స్కోరు బోర్డులో ఊపుతెచ్చాడు. హసరంగ బౌలింగ్‌లో అక్షర్ 4,4,6తో 19 పరుగులు పిండుకొన్నాడు. తీక్షణ బౌలింగ్‌లో 4,4,6 బాదిన అక్షర్ మరో భారీ షాట్ ఆడే క్రమంలో అవుటయ్యాడు. మెక్‌గుర్క్ (9), కరుణ్ నాయర్ (0) విఫలమయ్యారు.



## లక్నో టీమ్‌తో చేరిన స్పీడ్ స్టార్ మయాంక్

ఐపీఎల్ 2025 ఇంట్రెస్టింగ్‌గా సాగుతోంది. ఉత్కంఠభరిత మ్యాచ్‌లతో అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. హై స్కోరు మ్యాచ్‌లతోనే కాకుండా.. లో స్కోరింగ్ గేమ్‌లు కూడా ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్ ఇస్తున్నాయి. ఇక ఈ సీజన్‌లో కొత్త కెప్టెన్ రిషబ్ పంత్ నాయకత్వంలో బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్ పర్వాలేదనిపిస్తోంది. ఇప్పటివరకు 7 మ్యాచ్‌లు ఆడగా.. నాలుగు మ్యాచ్‌ల్లో గెలుపొందింది. 8 పాయింట్లతో పాయింట్స్ టేబుల్‌లో ఐదో స్థానంలో ఉంది. ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే మిగిలిన 7 మ్యాచ్‌ల్లో కచ్చితంగా 8 విజయాలు సాధించాలి. గత మ్యాచ్‌లో చెన్నై చేతిలో ఓటమి పాలైన పంత్ సేన.. ఈ నెల 19న రాజస్థాన్ రాయల్స్‌తో సెకండాఫ్ పోరు మొదలు పెట్టనుంది. ఈ నేపథ్యంలోనే 156.7 వేగంతో బౌలింగ్ చేసే ప్రమాదకరమైన భారత బౌలర్ జట్టులో చేరాడు.టీమిండియా సూపర్ ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ లక్నో టీమ్‌లో చేరాడు. మయాంక్ రీఎంట్రీపై ఎల్ఎస్‌జీ అధికారికంగా వీడియో ద్వారా ప్రకటించింది. సోషల్ మీడియాలో వీడియోను షేర్ చేస్తూ.. 'మయాంక్ యాదవ్ ఈజ్ బ్యాక్' అనే క్యాప్షన్‌లో ఇచ్చింది. మయాంక్ వెన్నునొప్పి కారణంగా ఆటకు దూరంగా ఉన్నాడు. ఆ తరువాత కోలుకున్నా.. కాలి వేలికి మళ్లీ గాయం కావడం.. ఈ గాయం ఇన్‌ఫెక్షన్‌కు గురి కావడంతో రీఎంట్రీ మరింత ఆలస్యమైంది. గతేగాది టీమిండియా తరుఫున అంతర్జాతీయ అరంగేట్రం చేసిన మయాంక్.. బంగ్లాదేశ్‌తో స్వదేశంలో జరిగిన మూడు టీ20 మ్యాచ్‌లలో ఆడాడు. ఆ తరువాత వెన్నునొప్పి కారణంగా దేశీయ సీజన్‌కు దూరమయ్యాడు. బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పునరావాసం పొందాడు. మయాంక్ రీఎంట్రీపై లక్నో సూపర్ జెయింట్స్ కోచ్ జస్టిన్ లాంగర్ సంతోషం వ్యక్తం చేశాడు. మాయాంక్ ఇప్పుడు పరుగెత్తడం.. బౌలింగ్ చేయడం ప్రారంభించాడని.. ఇది భారత క్రికెట్, ఐపీఎల్ రెండింటికీ చాలా మంచి విషయమని అన్నారు. %చీజూ% లో మయాంక్ బౌలింగ్ వీడియో చూశానని.. అతను 90 నుంచి 95 శాతం ఫిట్‌గా కనిపించాడని చెప్పారు. ఈ సీజన్‌కు ముందు ఆటగాళ్ల గాయాలు లక్నో టీమ్‌ను బాగా దెబ్బ తీశాయి.

# సురుచి 'డబుల్'

## వరల్డ్ కప్‌లో రెండు స్వర్ణాలు కైవసం



లిమా (పెరూ): భారత టీనేజ్ షూటర్ సురుచి సింగ్ ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్‌లో రెండు స్వర్ణాలతో సత్తా చాటింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత ఈవెంట్‌లో విజేతగా నిలిచిన సురుచి.. ఆ తర్వాత మిక్స్‌డ్ ఈవెంట్‌లో సౌరభ్ చౌదరితో కలిసి స్వర్ణం నెగ్గడం విశేషం. వ్యక్తిగత ఈవెంట్‌లో సురుచి 243.6 పాయింట్లు స్కోరు చేసి బంగారు పతకం దక్కించుకుంది. 242.3 పాయింట్లతో మనూ భాకర్ రెండోస్థానంలో నిలిచి రజతానికి పరిమితమైంది. చైనా షూటర్ యావో కియాన్‌గ్జున్ కాంస్యం అందుకుంది. ఇక, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ ఈవెంట్ స్వర్ణ పతక పోరులో 17-9తో చైనా జోడీని ఓడించి పసిడి దక్కించుకుంది.

## 26 బంతుల్లో సెంచరీ చేసిన జైన్ నఖ్వీ



ఐపీఎల్ 2025 టోర్నమెంట్‌లో ఇప్పటివరకు ఆడిన మ్యాచ్‌లలో చాలా మంది బ్యాటర్లు అద్భుతంగా రాణించారు. ప్రియాన్ష్ ఆర్య, అభిషేక్ శర్మ వంటి యువ ఆటగాళ్లు తమ విధ్వంసకర బ్యాటింగ్‌తో అద్భుతాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఐపీఎల్ మధ్యలో 23 ఏళ్ల జైన్ నఖ్వీ 26 బంతుల్లో సెంచరీ సాధించి సంచలనం సృష్టించాడు. జైన్ నఖ్వీని క్రికెట్ లో కొత్త సంచలనంగా చూస్తున్నారు. విశేషమేమిటంటే జైన్ నఖ్వీ చివరి ఓవర్లో 6 బంతుల్లో వరుసగా 6 సిక్సర్లు కొట్టి చరిత్ర పుటల్లో తన పేరును నమోదు చేసుకున్నాడు. యూరోపియన్ టీ20 మ్యాచ్ లో జైన్ నఖ్వీ ఎంతో మంది బ్యాటర్లు కూడా కలలు కనే దానిని సాధించాడు. యూరోపియన్ టీ20లో టీమ్ సివిడేట్, మారో?ర్ మిలానో జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో జైన్ నఖ్వీ అద్భుతంగా రాణించాడు. మార్ఖోర్ మిలానో తరపున ఆడిన జైన్ నఖ్వీ దాదాపు అద్భుతమే చేశాడు. చివరి ఓవర్లో జైన్ నఖ్వీ వరుసగా 6 బంతుల్లో 6 సిక్సర్లు బాదాడు. 26 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి చరిత్ర సృష్టించాడు. తన సెంచరీ పూర్తి చేసిన తర్వాత కూడా జైన్ నఖ్వీ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. జైన్ నఖ్వీ 37 బంతుల్లో 160 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. జైన్ నఖ్వీ తన ఇన్నింగ్స్ లో 24 సిక్సర్లు, 2 ఫోర్లు కొట్టాడు. జైన్ నఖ్వీ 432.43 స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేశాడు. మొదట బ్యాటింగ్ చేసిన మారో?ర్ మిలానో జైన్ నఖ్వీ సెంచరీతో 2 వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. జైన్ కాకుండా, అటా ఉల్లా 2 పరుగులు చేయగా, వాసల్ హుస్సేన్ 25 పరుగులు చేశాడు. 211 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సివిడేట్ జట్టు 9 ఓవర్లలో 106 పరుగులకు ఆలౌటైంది. సివిడేట్ తరపున షాబాజ్ మసూద్ అత్యధికంగా 34 పరుగులు చేశాడు.జైన్ నఖ్వీ ఇటలీ జట్టు తరపున ఆడుతున్నాడు. జైన్ నఖ్వీ ఇప్పటివరకు 4 టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ల్లో ఇటలీకి ప్రాతినిధ్యం వహించాడు. ఈ కాలంలో జైన్ నఖ్వీ 7 పరుగులు మాత్రమే చేశాడు.

# ఉద్యోగాలను ప్రకటించిన భారతీయ క్రికెట్ కంట్రోల్ బోర్డ్




భారతీయ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ఉద్యోగాలను ప్రకటించింది. బోర్డు బుధవారం ఖాళీల గురించి సమాచారం ఇచ్చింది. మహిళల టీమ్ ఇండియాకు ప్రధాన ఫిజియోథెరపిస్ట్, కోచ్ అవసరం. బిసిసిఐ ఖాళీలతోపాటు అర్హతలు, అనుభవం ఎంత ఉండాలి అనే వివరాలను కూడా స్పష్టంగా తెలిపింది. ఈ పదవుల్లో పని చేసే వ్యక్తులు ఆటగాళ్ల ప్రదర్శనను మెరుగుపరచడంలో సహాయపడతారు. అలాగే గాయాల తర్వాత వేగంగా కోలుకోవడానికి పనిచేస్తారు.భారతీయ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ సీనియర్ మహిళల టీమ్ ఇండియా కోసం రెండు ప్రధాన పోస్టులు ఖాళీగా ఉన్నట్టు నోటిఫికేషన్ విడుదల చేసింది. మొదటి పదవి ప్రధాన ఫిజియోథెరపిస్ట్ కోసం అయితే, రెండోది కండిషనింగ్ కోచ్ కోసం. ఈ రెండు పదవుల్లో పనిచేసే వ్యక్తులు బెంగళూరులో ఉన్న బిసిసిఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పని చేస్తారు. ఫిజియో బాధ్యత ఆటగాళ్లు గాయపడిన తర్వాత ఎక్కువగా ఉంటుంది. ఆటగాళ్ల త్వరగా కోలుకొని మళ్లీ మ్యాచ్‌లు ఆడేలా సహాయపడాలి. దీని కోసం ప్రతిరోజూ సెషన్లు ఉంటాయి. స్పోర్ట్స్ లేదా మస్కులోస్కెలిటల్ ఫిజియోథెరపీ/స్పోర్ట్స్ అండ్ ఎక్సర్‌సైజ్ మెడిసిన్/స్పోర్ట్స్ రీహాబిలిటేషన్‌లో స్పెషలైజేషన్ ఉంటాలి. దీంతోపాటు ఈ ఫిజియో థెరపీ విభాగంలో పీజీ చేసి ఉండాలి. అలాగే ఫిజియోథెరపీలో కనీసం 10 సంవత్సరాల అనుభవం కూడా అవసరం అని బీసీసీఐ నోటిఫికేషన్‌లో పేర్కొంది. దరఖాస్తు చేసే ఫిజియోకు ఏదైనా జట్టు లేదా అథ్లెట్‌తో పనిచేసిన అనుభవం కూడా ఉండాలి అని చెప్పింది. స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ ఆటగాళ్ల కోసం వార్మ్‌అప్ షెడ్యూల్ చేస్తారు. అలాగే మ్యాచ్‌కు ముందు ప్రాక్టీస్ చేయిస్తారు. వారు ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను కూడా చూసుకుంటారు. దీని కోసం ప్రత్యేక ప్రోగ్రామ్‌లను రూపొందించే బాధ్యత ఉంటుంది. ఈ పదవికి దరఖాస్తు చేసుకోవడానికి కనీసం 7 సంవత్సరాల అనుభవం అవసరం ఉంటుందని బీసీసీఐ తన నోటిఫికేషన్‌లో వెల్లడించింది. అలాగే ఏదైనా జట్టు లేదా అథ్లెట్‌తో పనిచేసిన అనుభవం కూడా ఉండాలి. ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఉన్న అనుభవం బట్టి జీతం ఇస్తారు. సాధారణంగా ఫిజియోథెరపిస్టులకు పది నుంచి 50 లక్షల వరకు జీతం ఉంటే ఛాన్స్ ఉంది. పురుషుల జట్టులో పని చేసేవాళ్లకు కోట్లలో ఇస్తారు. మహిళా జట్టుతో పని చేసే స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్‌కు కూడా పది నుంచి 30 లక్షల వరకు ఇస్తారని తెలుస్తోంది. పురుషుల జట్టు నుంచి లాభాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి అక్కడ పని చేసే స్టాఫ్‌కు ఎక్కువ జీతాలు చెల్లిస్తారు. మహిళా క్రికెట్ జట్టు ఇప్పుడిప్పుడో వృద్ధిలోకి వస్తున్నందున జీతాలు చెల్లింపు కూడా యావరేజ్‌గా ఉంటుంది. ఈ జీతాల గురించి మాత్రం తన నోటిఫికేషన్‌లో ఎలాంటి వివరాలు బీసీసీఐ ఇవ్వలేదు.

# రూ.98,000 దాటిన బంగారంధర

బంగారం ధర సరికొత్త గరిష్ఠ స్థాయికి చేరుకుంది. 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.98 వేలు దాటింది. ఢిల్లీలో ఒక్కరోజులోనే రూ. 1,650 పెరిగి రూ.98,100 ను తాకింది. సాయంత్రం 4.30 గంటలకు హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల పసిడి రూ.97,700 కు చేరుకుంది.

వెండి ధర కూడా భారీగానే పెరిగింది. కిలో వెండి రూ. 1,900 పెరిగి రూ.99,400లకు చేరింది. మంగళవారం కిలో వెండి రూ. 97,500 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 3,318 డాలర్లకు చేరుకుంది. గోల్డ్ మన్ శాక్స్ అంచనా ప్రకారం బంగారం ధరలు ఈ ఏడాది చివరి నాటికి రూ. 1.25 లక్షలకు పెరిగే అవకాశం ఉంది. వాణిజ్య యుద్ధం, ట్రంప్ సుంకాల ప్రభావంతో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# తెలుగు దర్శకుడిని కాకా పడుతున్న అర్జున్ కపూర్



అర్జున్ రెడ్డి సినిమాతో టాలీవుడ్‌లో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకున్న దర్శకుడు సందీప్ రెడ్డి వంగ. అదే సినిమాను బాలీవుడ్‌లో రీమేక్ చేయడంతో అక్కడ కూడా స్టార్ దర్శకుడిగా మారిపోయాడు. కబీర్ సింగ్ సినిమాతో బాలీవుడ్‌లో పరిచయం కావడంతో పాటు, స్టార్ దర్శకుడిగా పేరు దక్కించుకున్న సందీప్ రెడ్డి వంగ తాజాగా రణబీర్ కపూర్‌తో యానిమల్ సినిమాతో తన స్థానంను మరింత పదిలం చేసుకున్నాడు. హిట్స్ లేక ఢీలా పడ్డ బాలీవుడ్‌కి యానిమల్‌తో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని ఇవ్వడంతో సందీప్ రెడ్డి వంగపై హిందీ స్టార్స్‌లో నమ్మకం పెరిగింది. అందుకే ఆయన దర్శకత్వంలో నటించేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఆయన దర్శకత్వంలో నటించేందుకు రెడీ అన్నట్లుగా ఇండైరెక్ట్ హింట్స్ ఇస్తున్నారు.%ఇటీవల బాలీవుడ్ నటుడు అర్జున్ కపూర్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మన తెలుగు దర్శకుడు సందీప్ రెడ్డి వంగపై స్పందించాడు. యానిమల్ చిత్ర దర్శకుడు సందీప్ రెడ్డి సినిమాలను చూస్తూ ఉంటే పిచ్చెక్కుతుందని, ఆయన సన్నివేశాల్లో హీరోల ప్రవర్తన, వారి ఆలోచన తీరు ఆశ్చర్యకంగా ఉంటుందని అర్జున్ కపూర్ అన్నాడు. అర్జున్ రెడ్డి సినిమాలో సందీప్ రెడ్డి వంగ హీరో పాత్రను చూపించిన తీరు నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ముఖ్యంగా కొన్ని బోల్డ్ సన్నివేశాల్లో హీరోను చూపించి, జనాలను మెప్పించడం కేవలం సందీప్‌కి మాత్రమే చెల్లింది అంటూ ఆయన చెప్పుకొచ్చాడు. అర్జున్ రెడ్డి/కబీర్ సింగ్ సినిమాలోని హీరో పాత్ర ట్రెండ్ సెట్టర్ అనడంలో సందేహం లేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశాడు.సందీప్ వంగ సినిమాల్లో హీరోల చర్యలతో నేను ఏకీభవించను. కానీ వారు ఆలోచించే తీరు, ఒక సంఘటన జరిగినప్పుడు వారు ఆలోచించే విధానం తనకు నచ్చుతుందని అర్జున్ కపూర్ అన్నాడు. ఆయన సినిమాల్లో ఎడిటింగ్, ఫ్రేమింగ్, విజువల్స్, ఆడియో ఇలా ప్రతి ఒక్కటి చాలా స్పెషల్‌గా ఉంటాయని అర్జున్ కపూర్ చెప్పుకొచ్చాడు. యానిమల్ సినిమాలో ఒక ఫైట్ సన్నివేశంలో హీరోను చూపించిన తీరును నేను ఎప్పటికీ మరచి పోలేను అంటూ అర్జున్ కపూర్ చెప్పుకొచ్చాడు. మొత్తానికి సందీప్ రెడ్డి వంగ పై అర్జున్ కపూర్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక దర్శకుడి గురించి నటుడు ఈ స్థాయిలో మాట్లాడుతున్నాడు అంటే కచ్చితంగా అతడి దర్శకత్వంలో ఈ నటుడు నటించాలని ఆశ పడుతున్నట్లు అర్థం చేసుకోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# విశాఖపట్నంలో డీఎస్‌పీ మ్యూజిక్ కాన్సర్ట్‌కు పోలీసుల అనుమతి నిరాకరణ

## భద్రతా కారణాల దృష్ట్యా పర్మిషన్ ఇవ్వలేమన్న సీపీ శంఖబ్రత బాగ్చి



టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్‌కు ఏపీ పోలీసులు ఊహించని షాక్ ఇచ్చారు. ఈ నెలలో విశాఖపట్నంలోని విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్‌లో డీఎస్‌పీ నిర్వహించాలనుకున్న మ్యూజిక్ కాన్సర్ట్‌కు పోలీసులు అనుమతి నిరాకరించారు. భద్రతా కారణాల దృష్ట్యా పర్మిషన్ ఇవ్వలేమని సీపీ శంఖబ్రత బాగ్చి చెప్పారు. కాగా, విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్ వాటర్ వర్ల్డ్‌లో ఇటీవల ఓ బాలుడు మునిగి మృతిచెందాడు. ఈ ఘటన నేపథ్యంలోనే దేవీశ్రీకి అనుమతి నిరాకరించినట్లు సమాచారం. అయితే, ఈ కాన్సర్ట్‌కు సంబంధించి నిర్వాహకులు ఇప్పటికే చాలా ఏర్పాట్లు చేశారు. భారీగా ఆన్‌లైన్‌లో టికెట్లు కూడా విక్రయించారు. ఇలాంటి సమయంలో ఇప్పుడు పోలీసులు పర్మిషన్ ఇవ్వకపోవడంతో డీఎస్‌పీతో పాటు నిర్వాహకులు, షో టికెట్లు కొనుగోలు చేసిన వారు ఆందోళన చెందుతున్నారు.

# చిత్రసీమలో ఏఐ వినియోగం

## త్వరలోపే కంపెనీ ప్రారంభించనున్న దిల్‌రాజు




టాలీవుడ్ అగ్ర నిర్మాతల్లో ఒకరైన దిల్ రాజు సినీ రంగంలో మరో వినూత్న ప్రయాణాన్ని ప్రారంభించ బోతున్నాడు. క్వాంటం ఏఐ గ్లోబల్‌తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మీడియా కంపెనీని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త వెంచర్ ద్వారా సినీ రంగంలో అత్యాధునిక ఏఐ సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చే లక్ష్యంతో మే 4న కంపెనీ పేరు సహా పూర్తి వివరాలను వెల్లడించనున్నారు. ఈ ప్రకటనను దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అధికారికంగా విడుదల చేసింది, ఈ సందర్భంగా ఓ వీడియోను కూడా షేర్ చేశారు. ఈ కొత్త కంపెనీ వినోద రంగానికి ప్రత్యేకంగా రూపొందించిన అధునాతన ఏఐ సాధనాలను అభివృద్ధి చేసి అందించనుంది. దిల్ రాజు ఈ సహకారం గురించి మాట్లాడుతూ, సినిమా నిర్మాణంలో ఏఐ సాంకేతికత ద్వారా కొత్త అవకాశాలను సృష్టించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ ప్రకటన సినీ అభిమానులు, ఇండస్ట్రీ నిపుణులలో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# డ్రగ్స్ అలవాటున్న వారితో నటించను

## మళయాల నటి విన్సీ సోనీ అలోషియన్



డ్రగ్స్ అలవాటున్న హీరోలతో ఇకముందు నటించకూడదని మళయాల నటి విన్సీ సోనీ అలోషియస్ నిర్ణయం తీసుకున్నారు. గతంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని గుర్తుచేసుకున్న నటి విన్సీ ఈ విషయం చెప్పారు. ఒక సినిమా సెట్స్‌లో హీరో తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని తెలిపారు. అయితే అతడి పేరును మాత్రం విన్సీ వెల్లడించలేదు. సినిమా షూటింగ్ సమయంలో ఆ హీరో డ్రగ్స్ తీసుకున్నాడు. నాతో అనుచితంగా ప్రవర్తించాడు. ఆ షూటింగ్ జరిగినన్ని రోజులు ఎంతో ఇబ్బందిపడ్డా. తన ముందే దుస్తులు మార్చుకోమని ఇబ్బందిపెట్టాడు. అందరి ముందే ఇలాంటి మాటలు మాట్లాడేవాడు. నా జీవితంలో ఇది ఒక అసహ్యకరమైన సంఘటన. దీని తర్వాత ఇక డ్రగ్స్ అలవాటు ఉన్న నటులతో నటించకూడదని నిర్ణయించుకున్నాను. నేను తీసుకున్న ఈ నిర్ణయం వల్ల బహుశా భవిష్యత్తులో నాకు సినిమాల్లో ఎక్కువ అవకాశాలు రాకపోవచ్చు. కానీ, ఈ విషయాన్ని బహిరంగంగా చెబుతున్నాను. ఈ వ్యసనం ఉన్న వారితో నేను నటించను. నాతో అలా ప్రవర్తించిన నటుడి గురించి అందరికీ తెలుసు కానీ ఎవరూ స్పందించలేదు. డ్రగ్స్ తీసుకోవడం అతడి పూర్తి వ్యక్తిగత విషయం కావచ్చు.. కానీ, వృత్తిపరమైన వాతావరణంపై అది ప్రభావం చూపకూడదు. ఇది ఆమోదయోగ్యం కాదని విన్సీ అన్నారు. ప్రస్తుతం విన్సీ సోనీ ఆరోపణలు మలయాళ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఇప్పటికే ఈ పరిశ్రమలో ఎంతోమంది మహిళలు కాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని జస్టిస్ హేమ కమిటీ- గతేడాది ఓ నివేదిక స్పష్టం



# బంధం బలంగా ఉండాలంటే.. ఒంటరితనం రావద్దు

ప్రజంట్ బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ లో బాగా వినిపిస్తున్న పేరు రష్మిక మందన. సక్సెస్‌లతో దూసుకపోతున్న ఈ ముద్దుగుమ్మ క్షణం తీరిక లేకుంగా వరుస షూటింగ్‌లతో బిజీగా ఉంది. బాలీవుడ్‌లో క్రేజీ స్టార్‌గా మారిపోయిన రష్మిక.. ఆయుష్మాన్ ఖురానా తో 'థామా' అనే చిత్రంలో బిజీగా ఉంది. ఇది హారర్ మూవీ కావడంతో గత కొన్ని రోజుల నుంచి నైట్ షూట్ అంటూ తిరుగుతోంది. ఇక మూవీస్ విషయం కాస్త పక్కన పెడితే. రౌడి హీరో విజయ్, రష్మిక ఇద్దరు డేటింగ్‌లో ఉన్నారన్నే వార్తలు ఎప్పటి నుంచో వింటున్నాం. చాలా సార్లు వీరిద్దరు మేము జస్ట్ ఫ్రెండ్ అని చెప్పిన.. ఏ వెకేషన్‌లకు వెళ్లినా ఇద్దరు కలిసే వెళతారు. ఇద్దరూ ఒకే చోట ఉంటారు.. కానీ వేర్వేరు ఫొటోలను షేర్ చేస్తుంటారు. అయితే తాజాగా రష్మిక రిలేషన్ షిప్ గురించి ఓ పోస్ట్ పెట్టింది.. రష్మిక కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు ఆమెకు సంబంధించిన ప్రతి ఒక అప్ డేట్ అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా 'రిలేషన్ స్ట్రాంగ్‌గా ఉండాలంటే పాటించాల్సిన రూల్ ఏంటో తెలుసా? ఎప్పుడూ ఏ క్షణం అయినా సరే ఒంటరిగా బాధపడే రోజు రాకుండా చూసుకోవాలి.. కష్టసుఖాల్లో ఇద్దరూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ.. ఎట్టి పరిస్థితుల్లోనూ చేయి విడవద్దు అనే రూల్ పెట్టుకుంటే చాలు' అని ఎక్కడో వచ్చిన ఓ పోస్ట్‌ను, తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేసింది. అంతే కాదు 'ఈ రూల్‌ని నేను కూడా నేను కూడా అంగీకరిస్తున్నా.. ఒప్పుకుంటున్నా' అని రష్మిక రాసుకొచ్చింది.

# హరిహరవీరమల్లు పవన్ యాక్షన్ సీన్స్



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్‌గా సిద్ధమవుతోంది. తాజాగా ఈ సినిమాపై జ్యోతికృష్ణ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఒక యాక్షన్ సీక్వెన్స్‌ను రూపొందించే బాధ్యత పవన్ కల్యాణ్ తీసుకున్నారు. ఈ సినిమాలో మొత్తం ఆరు యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. 20 నిమిషాలపాటు- ఉండే ఒక దాన్ని పవన్ రూపొందించారు. ఇది ఎంతో ప్రత్యేకమైనది. ఈ సీక్వెన్స్‌లో 1100 మంది పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ స్టూడియోలో 61 రోజులు దీన్ని చిత్రీకరించాం. దీని కోసం ఆయన ఎంతో కష్టపడ్డారు. గ్రౌండ్ వర్క్ చేశారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్లతో చర్చించారు. సినిమా మొత్తంలో ఇదే హైలైట్ కానుందని తెలిపారు. ఇక ఈ సినిమా కోసం ఆయన ప్రత్యేకంగా గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకున్నట్లు జ్యోతికృష్ణ తెలిపారు. ఇందులో పవన్ కల్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె కూడా ఇటీ-వల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ సినిమాలోని ప్రతి అంశంలో పవన్ భాగమయ్యారని తెలిపారు. రెండు పార్ట్‌లుగా తెరకెక్కుతున్న ఈ చిత్రం తొలి భాగం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో మే9న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# అరుంధతి,అమ్మోరు లాంటి సినిమా ఓదెల-2

## శర్వానంద్ ఆసక్తికర కామెంట్స్



'ఓదెల 2' టీ-జర్ చూడగానే 'అరుంధతి', 'అమ్మోరు' సినిమాలు చూసిన అనుభూతి కలిగింది. ఏదో మ్యాజిక్ జరగనుందనే నమ్మకం నాకుందని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఆయన ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'ఓదెల 2' ప్రీరిలీజ్ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తమన్నా ప్రధాన పాత్రలో సంపత్ నంది సూపర్ విజన్‌లో రూపొందిన పాన్ ఇండియా చిత్రమిది. అశోక్ తేజ దర్శకత్వం వహించారు.హెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్ సింహ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 17న విడుదల కానున్న నేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. 'సంపత్ నందితో ఏడాదిగా కలిసి ప్రయాణిస్తున్నా. ఆయనొక అడిక్షన్. తమన్నా ఆయనతో నాలుగు చిత్రాలు చేశారంటే మామూలు విషయం కాదు. నాకు ఆమెను హీరోయిన్ అని పిలవడం ఇష్టం లేదు. తనొక అద్భుతమైన ఆర్టిస్ట్. రెండు దశాబ్దాలుగా కథానాయికగా కొనసాగడం మామూలు విషయం కాదు. ఒక మాస్ సినిమా కోసం ప్రేక్షకులు ఎలా అయితే ఎదురు చూస్తారో.. 'ఓదెల 2' కోసం అంతే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్ర ఓపెనింగ్స్ అదిరిపోతాయని నేను బలంగా నమ్ముతున్నా. టీజర్, -ట్రైలర్స్ నాకు బాగా నచ్చాయి. అందరూ కలిసి చాలా మంచి సినిమా చేశారు. ఈ వేసవికి ఇదే బ్లాక్‌బస్టర్ అవుతుందని నా నమ్మకం అన్నారు.ఈ సినిమా, శివశక్తి పాత్ర నా కెరీర్‌లో చాలా ప్రత్యేకం అని తమన్నా అన్నారు. ఈ చిత్రంలో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నా. తప్పకుండా ఇది అందరికీ నచ్చుతుంది. మీ స్పందన కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా అంది.